వార్తా పత్రికలు
అధిక సంఖ్యలో పుస్తకముల
ముద్రణ కోసం
సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్
ప్రెస్ మల్టీకలర్ వెబ్
ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

వైజాగ్ మీడియా
ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్
మీడియాలో రిపోర్టింగ్- డిటిపి-
ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్-
సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్-
అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ
కొరకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 21 విశాఖపట్నం, 26 అక్టోబరు 2022 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ఎయిర్ పోర్టు, గిరిజన విశ్వ విద్యాలయాలకు భూసేకరణ త్వరగా పూర్తి చేయండి




విజయనగరం: వచ్చే నవంబర్ నెలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలకు శంకుస్థాపన చేయించాలనే ఆలోచనతో ప్రభుత్వం వుందని, వీటి ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ, నిర్వాసితుల పునరావాసం త్వరగా పూర్తి చేసి శంకుస్థాపనకు సిద్ధం చేయాలని రాష్ట్ర విద్య శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. ఈ రెండు ప్రాజెక్టుల భూసేకరణలో ఎదురవుతున్న సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారానికి ప్రభుత్వ పరంగా చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు మంత్రి ఆదేశాలిచ్చారు. కలెక్టర్ కార్యాలయంలో మంత్రి మంగళవారం జిల్లా కలెక్టర్, ఎస్.పి., జే.సి., ఆర్.డి.ఓ.లు, భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లు, జి.ఎం.ఆర్. ఎయిర్ పోర్టు ప్రాజెక్ట్ సి.ఇ.ఓ. మనోమయ్ రాయ్, ప్రాజెక్ట్ హెడ్ రామరాజు తదితరులతో ఈ రెండు ప్రాజెక్టులపై సమీక్షించారు.

జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు, శాసన సభ్యులు బొత్స అప్పల నరసయ్య, కడుబండి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్న ఈ సమావేశంలో ముందుగా భోగాపురం ఎయిర్ పోర్టు భూసేకరణ అంశంపై న్యాయస్థానాల్లో వున్న కేసులు, వాటిపై ప్రభుత్వ పరంగా చేపట్టిన చర్యల గురించి జిల్లా కలెక్టర్ ఏ సూర్యకుమారి, జే.సి. మయూర్ అశోక్ ద్వారా తెలుసుకున్నారు. జి.ఎం.ఆర్. సంస్థ ప్రతినిధులతో కుడా ఈ అంశంపై మాట్లాడారు. ఎయిర్ పోర్టు టెర్మినల్ భవనాలు, అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూములు ముందుగా జి.ఎం.ఆర్. సంస్థకు ఇచ్చే విషయంపై దృష్టి సారించాలని మంత్రి ఈ సందర్భంగా చెప్పారు. ఆ సంస్థకు ఇచ్చిన కమిట్మెంట్ మేరకు భూములు ముందుగా అందజేయాలని పేర్కొన్నారు. నిర్వాసిత కాలనీల్లో ఇళ్ళ నిర్మాణం, రోడ్లు, సామాజిక భవనాల నిర్మాణంపై రోడ్లు, భవనాల శాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్వాసిత కాలనీ ల నిర్మాణంలో నిధుల విడుదల సమస్య ఏర్పడకుండా చర్యలు చేపడతామని మంత్రి స్పష్టం చేసారు. ఇళ్ళ నిర్మాణానికి అవసరమైన ఇసుకను ఉచితంగా అందించే ఏర్పాట్లు చేస్తామన్నారు. నిర్వాసితుల ఇళ్ళ నిర్మాణాలు త్వరగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. కాలనీల నిర్మాణంలో ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామన్నారు.

కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం భుసేకరణపై బొబ్బిలి ఆర్.డి.ఓ. శేషశైలజ ప్రస్తుత పరిస్థితిని మంత్రికి వివరించారు. డి.పట్టా భూములు, జిరాయితీ భూములు, ఎలాంటి పట్టా లేకుండా ఇతరుల స్వాధీనంలో వున్న భూములకు సంబంధించి వచ్చే సమావేశం నాటికి పూర్తి సమాచారంతో రావాలని మంత్రి సూచించారు. గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసే ప్రాంతానికి చెందిన గ్రామ సర్పంచ్ తో మంత్రి మాట్లాడారు. ఎంతో ప్రతిష్టాత్మక విద్యా సంస్థ ఏర్పాటవుతున్నందున ఆ ప్రాంత రైతులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు భూసేకరణలో ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి కోరారు. గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తే ఆ ప్రాంత అభివృద్ధికి దోహదం చేస్తుందని ఈ అవకాశం విడిచిపెట్టకుండా ఆలోచించాలని సూచించారు. గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు కోసం ప్రతిపాదించిన స్థలంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు కోసం వెంటనే ప్రతిపాదనలు రుపొందిచాలని ఇ.పి.డి.సి.ఎల్. అధికారులను మంత్రి ఆదేశించారు. జాతీయ రహదారి నుంచి గిరిజన విశ్వవిద్యాలయం వరకు నాలుగు వరసల రహదారి నిర్మించేందుకు ప్రతిపాదనలు రూపొందించి అందజేయాలని రోడ్లు భవనాల శాఖ అధికారులని మంత్రి ఆదేశించారు.

(మిగతా 2లో)

## 29న స్వరూపానందేంద్ర స్వామీజీ జన్మదినోత్సవం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈనెల 29వ తేదీన నాగుల చవితి పండుగ రోజున స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి జన్మదిన మహోత్సవాన్ని విశాఖ శ్రీ శారదాపీఠం నిర్వహించనుంది. ఈ మేరకు చిన ముషిడివాడలోని పీఠ ప్రాంగణంలో భారీ ఏర్పాట్లు చేపడుతున్నారు. చిన ముషిడివాడ పరిసరాలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేయదలిచారు. తెలుగు రాష్ట్రాలోని భక్తులు స్వరూపానందేంద్ర జన్మదినోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 1964 నవంబరు 8వ తేదీన కార్తీక శుక్లపక్ష చవితి రోజున స్వరూపానందేంద్ర స్వామి జన్మించారు. ఆరోజు నాగుల చవితి కావడంతో ఏటా అదే రోజున స్వరూపానందేంద్ర స్వామి జన్మదినోత్సవాన్ని నిర్వహించడం పీఠం భక్తులు ఆనవాయితీగా కొనసాగిస్తు న్నారు. ఈ ఏడాది నాగుల చవితి 29వ తేదీన రావడంతో ఆ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆవహంతీ హోమం, అయుష్యహోమం చేపడుతున్నారు. వేద శాస్త్రాలను అనుసరించి ప్రాంతం సుభిక్షమవుతుందన్న విశ్వాసంతో ఆరోజు భారీ ఎత్తున

(మిగతా 2లో)

## బ్రిటన్ ప్రధానిగా రిషి సునాక్ నియామకం



లండన్: భారత మూలాలున్న రిషి సునాక్ మంగళవారం బ్రిటన్ ప్రధానిగా నియమితులయ్యారు. బ్రిటన్ రాజు చార్లెస్-3 అధికారికంగా ఆయన్ను ప్రధానిగా ప్రకటించారు. ఆయనకు బాధ్యతలు అప్పగించిన విషయాన్ని బకింగ్‌హామ్ ప్యాలెస్ వెల్లడించింది. దీంతో రిషి.. గడిచిన 200 ఏళ్లల్లో బ్రిటన్ పాలనాపగ్గాలు చేపట్టిన పిన్న వయస్కుడిగా చరిత్ర సృష్టించారు. కొత్త ప్రభుత్వ ఏర్పాటునకు కింగ్ చార్లెస్-3 నుంచి వచ్చిన ఆహ్వానాన్ని అంగీకరించినట్లు వెల్లడించారు. అనంతరం తొలి ప్రసంగం చేశారు. ప్రస్తుతం దేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని వెల్లడించారు.

"ప్రస్తుతం దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం అంతర్జాతీయంగా అన్ని మార్కెట్లపైనా ప్రభావం చూపుతోంది. ఈ దేశ ఆర్థిక లక్ష్యాలను సాధించడం కోసం లిజ్ ట్రస్(మాజీ ప్రధాని) పనిచేయడం తప్పుకాదు. ఆమె గొప్ప వ్యక్తి. కానీ కొన్ని పొరపాట్లు చోటుచేసుకున్నాయి. వాటిని సరిచేసేందుకు నాకు బాధ్యతలు అప్పగించారు. కన్జర్వేటివ్ పార్టీ ప్రతి దశలో పారదర్శకంగా పనిచేస్తోంది. మేం ప్రతిస్థాయిలో

(మిగతా 2లో)

## 30న డైమండ్ హిట్స్ ఆధ్వర్యంలో ఎస్పీ బాలు సంగీత విభావరి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలో ప్రముఖ సాంస్కృతిక సంస్థ డైమండ్ హిట్స్ అనకాపల్లివారి ఆధ్వర్యంలో ఈ నెల 30న గాన గంధర్వుడు, సంగీత పితామహుడు, పద్మవిభూణ్, భారతదేశంలో అన్ని భాషల్లోనూ వేలాది పాటలు ఆలపించిన స్వర్గీయ ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం పేరుతో "సంగీత విభావరి" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డైమండ్ హిట్స్ చైర్మన్ దాడి రత్నాకర్ తెలిపారు. ఈ మేరకు స్థానిక లక్ష్మీనారాయణ నగర్‌లోగల డీవీఆర్ క్యాంపు కార్యాలయంలో సంగీత విభావరికి సంబంధించిన పోస్టర్‌న్ రత్నాకర్ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ 1979వ సంవత్సరంలో మాజీ మంత్రి దాడి వీరభద్రరావు చే ప్రారంభించబడిన డైమండ్ హిట్స్ ఆధ్వర్యంలో 43 సంవత్సరాలుగా అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. సినీ

(మిగతా 2లో)

## నేడు స్టేడియంలో క్రికెట్ మ్యాచ్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): క్రీడలతో సనాతన ధర్మం సందేశం లో భాగంగా సేవ్ టెంపుల్స్ భారత్ ఆధ్వర్యంలో అజాదీక అమృత్ మహోత్సవాల స్పూర్తితో ' జైహింద్ ప్రీమియర్ లీగ్ (జే పీ ఎల్)" సమర్పణలో ఇన్విటేషన్ నాక్ ఔట్ క్రికెట్ టోర్నమెంట్ పి.ఎమ్.పాలెం, బి. గ్రౌండ్స్,విశాఖపట్నం లో 26 అక్టోబరు 2022 ఉదయం 8.30నుండి సాయంత్రం 6 గంటల వరకు జరుగనున్నదని సేవ్ టెంపుల్స్ భారత్, జైహింద్ ప్రీమియర్ లీగ్ ఛైర్మన్ డా. గజల్ శ్రీనివాస్ తెలిపారు. ఈ పరిమిత ఓవర్ల టోర్నమెంట్ లో షహీద్ వీర సావర్కర్ లెవెన్, షహీద్ అల్లూరి లెవెన్, షహీద్ భగత్ సింగ్ లెవెన్, షహీద్ చంద్ర శేఖర్ ఆజాద్ లెవెన్ జట్లు ఆడనున్నాయని జేపీఎల్ కన్వీనర్ శ్రీ ఫణీ%శీ%ద్ర తెలిపారు. భారతీయ క్రీడా సుహృద్భావం, భారత స్వాతంత్ర్య సంగ్రామ స్ఫూర్తి,, సనాతన ధర్మ ప్రచారాలు ముఖ్య లక్ష్యంగా ఈ టోర్నమెంట్ నిర్వహించబడుతుందని, అందరూ ఆహ్వానితులే అని, అనేకమంది సాధు, సంత్ పరివారం ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేష మని జేపీఎల్ డైరెక్టర్స్ ఎ. హేమంత్ శర్మ, మేడికొండ శ్రీనివాస్, డి.ఎస్ వర్మ, సంచాలకులు పట్టా రమేష్ తదితరులు తెలిపారు.

## 72వ వార్డులో అభివృద్ధి పనులపై శంకుస్థాపన



గాజువాక, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 72వ వార్డులో వార్డ్ అభివృద్ధి కొరకు సిసి రోడ్లు మరియు డ్రైనేజీ వార్డు ఇన్చార్జి సిరట్ల శ్రీనివాస్ (వాసు) ఆధ్వర్యంలో గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి చేతులమీదుగా మంగళవారం శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పినట్టుగా ప్రతి సచివాలయానికి 20 లక్షలు రోడ్లు కొరకు డ్రైనేజీలు మరమ్మత్తులు కొరకు సాంక్షన్ చేయవలసిందిగా ఎమ్మెల్యే కి ఆదేశాలు ఇవ్వడం జరిగినది. దీని నిమిత్తము నెల క్రితం గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే మరియు 72 వ వార్డ్ ఇన్చార్జ్ సిరట్ల శ్రీనివాస్ చైతన్య నగర్ లో పర్యటించినప్పుడు ఎన్నో సంవత్సరాల నుంచి రోడ్లుకు మరియు డ్రైనేజ్ సమస్య తో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే చేతుల మీదుగా రోడ్డుకి మరియు డ్రైనేజీకి 10 లక్షల రూపాయలు నిమిత్తము శంకుస్థాపన చేయడం జరిగినట్లు చెప్పారు. వార్డు ఇన్చార్జ్ సిరట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తిప్పల నాగిరెడ్డి అభివృద్ధి కార్యక్రమాల్లో ముందున్నారని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో రాజన వెంకట్ రావు, ఊరుకుటి అప్పారావు, వాసవి నాయుడు, మధు సూధన రెడ్డి, నిర్మల, ధనలక్ష్మి, విజయ, సాయి, శత్రుఘ్నుడు, ఎస్ కే ఎమ్ ఎల్, డేవిడ్, రమేశ్,

(మిగతా 2లో)

## శాఖల సమన్వయంతోనే పథకాల అమలులో ప్రగతి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాల అమలుకు సంబంధించి అన్ని శాఖల డివిజన్, మండల స్థాయి అధికారులు సమన్వయంతో పని చేసి లక్ష్య సాధనకు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ కె. ఎస్. విశ్వనాధన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీవోలు, తహశీల్దార్లు, ఎంపీడీఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి అమలు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు నిర్దేశించిన గడువు లోగా అందించటంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న టిడ్కో ఇండ్లు, 90 రోజుల లో ఇళ్ల స్థలాలు, ఈ- క్రాప్, ఈ- కే వై సీ, రీసర్వే , ఏపీ సేవ, మీసేవ, స్పందన , మ్యుటేషన్, 22 ఏ భూములు, ప్రభుత్వ భూముల రక్షణ తదితర అంశాలపై చర్చించారు. ముఖ్యంగా స్పందన అర్జీల పెండెన్సీ లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. రీ సర్వే జరుగుతున్న ఆనందపురం ,పద్మనాభం, పెందుర్తి ,భీమిలి మండల గ్రామాల్లో ఎటువంటి తప్పిదాలు లేకుండా పనులు జరగాలన్నారు. 90 రోజుల లో ఇళ్ల స్థలాలు మంజూరు కార్యక్రమంలో ఆరు అంచెల తనిఖీ తప్పక చేయాలన్నారు. 22 ఏ భూములకు సంబంధించి పూర్తి సర్వే చేసి రిపోర్ట్ పంపించాలని ఆదేశించారు. ప్రభుత్వ భూముల రక్షణ, ఆక్రమణలు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు.అదేవిధంగా ప్రతి తహశీల్దార్ కార్యాలయంలో రికార్డ్ రూం స్వచ్ఛత పనులు ప్రారంభించాలని తెలిపారు.

అనంతరం జిల్లా విద్యాశాఖాధికారిణి తో కలిసి మండల విద్యాధికారులతో నాడు నేడు పనులలో భాగంగా పాఠశాల భవనాల నిర్మాణ పనులు , మౌలిక సదుపాయాలు, జగనన్న విద్యా కానుక గురించి సమీక్ష నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి , ప్రత్యేక ఉప కలెక్టర్ మాధవి ( హౌసింగ్), ఏడి సర్వే విజయకుమార్ , జిల్లా విద్యాశాఖాధికారిణి చంద్రకళతదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళా నిర్వహించిన దక్షిణ మధ్య రైల్వే

విజయవాడ, (పీఐబీ): దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ డివిజన్ రోజ్‌గార్ మేళా- మెగా జాబ్ మేళా ను ఈరోజు విజయవాడలోని డివిజనల్ రైల్వే ఆడిటోరియంలో నిర్వహించింది. ఈ కార్యక్రమానికి కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖబీ ఫిషరీస్ పశు సంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ ల సహాయ మంత్రి శ్రీ ఎల్ మురుగన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గౌరవనీయ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ, న్యూఢిల్లీ నుంచి జాతీయ స్థాయిలో 10 లక్షల మంది సిబ్బంది నియామకం కోసం రోజ్‌గార్ మేళా - రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను ఆన్ లైన్ మాధ్యమం ద్వారా ఈ రోజు ప్రారంభించారు. నూతనంగా నియమితులైన వారికి ప్రధాన మంత్రి అభినందనలు తెలిపారు.

విజయవాడలోని డివిజనల్ రైల్వే ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర సమాచార, ప్రసార, మత్స్య పశుసంవర్ధక, పాడిపరిశ్రమ శాఖల మంత్రి డాక్టర్ ఎల్ మురుగన్ మాట్లాడుతూ దేశ నిర్మాణంలో యువత పాత్ర ఎంతో కీలకమని, నూతన భారతావనిని నిర్మించడంలో ఎంపికైన అభ్యర్థులందరూ తమవంతు కృషితో, నిజాయితీతో, అంకితభావంతో విధులను నిర్వర్తించాలని కోరారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కొత్తగా 75000 మందికి నియామకాలు జరుగుతున్నాయని, ఇది భారతదేశంలో యువత సాధికారతకు కేంద్రం చేస్తున్న కృషికి నిదర్శనమన్నారు. మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, ఇ - గవర్నెన్స్ వంటి విధానాల ద్వారా డిజిటలైజేషన్, స్వయం సాధికారికత దిశగా భారతదేశం ప్రగతిని సాధిస్తోందని, అతి త్వరలోనే ప్రపంచ శక్తిగా భారత్ ఎదుగుతుందని మంత్రి పేర్కొన్నారు. 'వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టడం, విమానాశ్రయాలకు దీటుగా రైల్వే స్టేషన్‌లను అభివృద్ధి చేయడం, కోచ్‌ల ఆధునీకరణ, బయో టాయిలెట్‌ల ఏర్పాటు మొదలైన మార్పులతో దేశం అంతటా రైల్వే శాఖ ఉన్నతమైన సేవలను అందిస్తోందని మంత్రి అన్నారు. రాబోయే 25 సంవత్సరాలు దేశాభివృద్ధికి చాలా కీలకమైనవన్న మంత్రి, దానిని "అమృత్ కాల్"గా అభివర్ణించారు. భారతదేశాన్ని అన్ని రంగాలలోను స్వయంసమృద్ధి తో స్వావలంబన దిశగా ఎదిగేందుకు దృఢ సంకల్పంతో కష్టపడి పనిచేయాలని నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులకు మంత్రి విజ్ఞప్తి చేశారు. వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలలో కొత్తగా నియామకం పొందిన అభ్యర్థులకు ఆయన నియామక పత్రాలను అందజేశారు.

దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ విభాగం, డివిజనల్ రైల్వే మేనేజర్, శివేంద్ర మోహన్ మాట్లాడుతూ ఇలాంటి మహత్తర కార్యక్రమానికి ఆతిథ్యం ఇవ్వడం

(మిగతా 2లో)

# రామకృష్ణాపురంలో రామకృష్ణ బాబు పర్యటన



**అరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 13వ వార్డు రామకృష్ణాపురం గ్రామంలో విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు సుడిగాలి పర్యటన చేశారు . అక్కడ రోడ్స్, డ్రైనేజీలు, యూజీడ్ వర్క్స్, అలాగే స్థానిక సమస్యలను ప్రజలు ను అడిగి తెలుసుకున్నారు . సోమవారం జరిగే స్పందన కార్యక్రమంలో కమిషనర్ తెలియజేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో వార్డు అధ్యక్షులు పాత్రకొండ ధర్మారావు, తెలుగుయువత అధ్యక్షులు తురకపూడి బాలస్వామి , గ్రామ అధ్యక్షులు బైరాపుడు ,టీడీపీ నాయకులు సోనాపురం సుధాబాబు ,మహిళా సిటీ మీడియా కోఆర్డినేటర్ నూర్జాహన్ ,గుంజ్జ శ్రీనివాసరావు, సూరిబాబు, సంపంగి కాశీ , సంపంగి రాజు ,లక్ష్మణరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అభివృద్ధి పనుల ప్రగతిపై అధికారులతో ప్రత్యేక సమీక్ష



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఎమ్మెల్యే అభివృద్ధి పనులను ప్రగతి పై అధికారులు తో ప్రత్యేక సమీక్ష నిర్వహించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావుఆదేశాలు జారి చేసారు.పార్వతీపురం పురపాలక సంఘం పరిధిలో గల 30 వార్డులకు గాను 15 వార్డు సచివాలయాలు ఉండగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆధ్వర్యంలో పురపాలక సంఘంలో ఇప్పటికే 12 వార్డు సచివాలయాలలో గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరిగినది. కార్యక్రమంలో భాగంగా ఆయా సచివాలయాల పరిధిలో గల వాటర్ లో గడపగడపకు వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుని వారికి ప్రభుత్వం అందించిన సంక్షేమం అభివృద్ధి పథకాలను లను వివరించడంతో పాటు ఆయా అవార్డులలో దశాబ్దాల కాలంగా ఉన్న సమస్యలను తెలుసుకుని వాటి అభివృద్ధికి పూర్తి హామీని ఇవ్వడం జరిగినది.ఈ సందర్భంగా ఇప్పటికే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తి చేసిన సచివాలయంల పరిధిలో గల వార్డులలో అభివృద్ధి పనులకు ఇటీవల వరుస శంఖుస్థాపన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు అభివృద్ధి పనులను కూడా మొదలుపెట్టిన విశయం విదితమే. అయితే ఆయా వార్డులలో చేపట్టిన సీసీ రోడ్లు, కాలువలు వంటి నిర్మాణ పనుల అభివృద్ధి ప్రగతిపై ఈరోజు పురపాలక సంఘం కార్యాలయంలో గల కమిషనర్ ఛాంబర్లో చైర్ పర్సన్ అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్, అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించి అభివృద్ధి ప్రగతిపై చర్చించడం జరిగినది. మొదలు పెట్టిన నిర్మాణ పనులు అన్నీ కూడా సకాలంలో పూర్తి చేసేలా అలానే ఇంకా మొదలు పెట్టాల్సిన పనులను కూడా సత్వరమే ఆయా గుత్తేదారులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ఈ సమీక్షలో మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీస్వరి, వైస్ చైర్మన్ ఇండుపూరు గున్నేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు, ఏఈ ఆనంద్, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, వివిధ వార్డుల కౌన్సిలర్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, గుత్తేదారులు పాల్గొన్నారు.

**పంచాంగం**

బుధవారం 26-10-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
కార్తీక మాసం

తిథి : పాడ్యమి మ. 02.39
నక్షత్రం : స్వాతి మ. 01.21
వర్జ్యం : సా. 06.40 ల 08.11



సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.
బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో నగరంలో ఉన్నారు.
సెల్ : 9440537607


# కాకినాడకు 50 పడకల ఆయుర్వేద హాస్పిటల్ మంజూరు చేసిన కేంద్రం: రూ.8కోట్లు విడుదల



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడకు 50 పడకల ఆయుర్వేద ఆస్పటల్ మంజూరు చేయుటకు కృషిచేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి, కేంద్ర ఆయుష్ శాఖ మాత్యులు శ్రీ సర్బానంద సోనోవాల్ గారికి ప్రజల అందరి తరపున ధన్యవాదాలు తెలిపిన కాకినాడ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ గారు.

కేంద్ర ఆయుష్ డిపార్ట్మెంట్ ద్వారా కేంద్ర ప్రభుత్వం 50 పడకల ఇంటిగ్రేటెడ్ ఆస్పటల్ 8 కోట్ల రూపాయలతో కాకినాడకు మంజూరు చేసిన కేంద్రం, ఇప్పటివరకు డిస్పెన్సరీగా నడుస్తున్న ఆయుర్వేద కేంద్రం ఇకనుండి 50 హాస్పిటల్ పడకలుగా మారడం జరిగినది. ఆయుర్వేద హాస్పిటల్ ద్వారా ఆరోగ్య సేవలు పొందుతున్న అనేక మందికి ఇదొక మంచి అవకాశం కానుంది దేశవ్యాప్తంగా కరోనా తర్వాత ఆయుర్వేద వైద్యానికి ప్రజలు ప్రాధాన్యత ఇవ్వడం జరిగినది, రాష్ట్రంలో 50 పడకల హాస్పిటల్ విజయవాడ తిరుపతి లలో మాత్రమే ఉన్నాయి,ఇప్పుడు కాకినాడకు కేంద్ర ప్రభుత్వ%శ%,రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మంజూరు చేయడం జరిగినది, భవిష్యత్తులో మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు సహకారంతో ఈ ఆయుర్వేద హాస్పిటల్ వినియోగంలోకి వచ్చిన తర్వాత ఆయుర్వేద కళాశాల ఏర్పాటు ఇదొక మంచి అవకాశం అని తెలియజేసినారు.

# యునైటెడ్ కింగ్డమ్ ప్రధానమంత్రిగా భారత సంతతికి చెందిన రిషి సునక్



**న్యూఢిల్లీ:** భారత సంతతికి చెందిన రిషి సునక్ యునైటెడ్ కింగ్డమ్ ప్రధానమంత్రి అయ్యారు. ఇది దేశవ్యాప్తంగా పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఇది 1980ల నాటి జర్నలిస్టులలో చర్చను కూడా రేకెత్తించింది. దాదాపు 35 ఏళ్ల క్రితం ఎన్టీ రామారావు అమెరికా వెళ్లి అక్కడ జరిగిన తెలుగు మహాసభల్లో ప్రసంగించారు. అటెండర్లను ఉద్దేశించి రామారావు మాట్లాడుతూ 'ఏదో ఒక రోజు తెలుగు వ్యక్తి అమెరికా అధ్యక్షుడవుతారని ఆశిస్తున్నాను.' అని అన్నారు.నాడు ఎన్టి రామారావు మాటలు వైరల్ అయ్యాయి. ఎన్టీఆర్ ఎగతాళి చేసినందుకు కాంగ్రెస్కు మద్దతు ఇచ్చే మీడియాకు చెందిన ఒక వర్గం పెద్ద ఎత్తున విరుచుకుపడింది. ఎన్టీఆర్ రాజకీయ నిరక్షరాస్యుడని ఆయనకు గ్లోబల్ పాలిటిక్స్ లో ఓనమాలు కూడా తెలియదని ఆడిపోసుకున్నారు..కానీ ముప్పై ఐదేళ్ల తర్వాత ఎన్టీఆర్ మాటలే నిజమయ్యాయి. అనేక దశాబ్దాలు భారతదేశాన్ని పరిపాలించిన యునైటెడ్ కింగ్డమ్ను భారతీయ సంతతికి చెందిన వ్యక్తి పాలించడానికి రెడీ అయ్యారు.. యునైటెడ్ కింగ్డమ్ వంటి వలసవాద మనస్తత్వం ఉన్న దేశం ఉదారవాదంగా దేశంగా మారిపోయింది. ఇప్పుడు అమెరికా కూడా త్వరలో ఆలస్యంగానైనా భారతీయ సంతతికి చెందిన అధ్యక్షుడిని.. తెలుగు మూలానికి చెందిన అధ్యక్షుడిని ఎంపిక చేయడం ఖాయం. ఎందుకంటే ఇప్పటికే భారత మూలాలున్న కమలాహారిస్ ఆ దేశ ఉపాధ్యక్ష పదవి చేపట్టారు. ఆమెనే వచ్చేసారి అధ్యక్ష అభ్యర్థి అని అంటున్నారు. అదే జరిగితే ఎన్టీఆర్ మాట నిజమవుతుంది.ఇంగ్లండ్ లోని సౌథాంప్టన్ నగరంలో రిషి 1980 మే 12న జన్మించారు. ఆయన తల్లిదండ్రులు ఉష యశ్ వీర్. భారత్ లోని పంజాబ్ లో రిషిసునాక్ తల్లిదండ్రుల మూలాలున్నాయి. వారు టాంజానియా కెన్యా నుంచి బ్రిటన్ కు వలసవచ్చారు. సునాక్ తండ్రి యశ్ వీర్ వైద్యులు కాగా.. తల్లి మెడికల్ షాప్ నిర్వహించేవారు. ఆక్స్ ఫర్డ్ లో ఫిలాసఫీ ఎకనామిక్స్ అభ్యసించారు. మన భారత ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి కుమార్తె అక్షతా మూర్తిని రిషి సునాక్ వివాహం చేసుకున్నారు. 2009లో వీరికి పెళ్లి అయ్యింది. ఇద్దరు కుమార్తెలున్నారు. తొలిసారి 2015లో రిచ్ మండ్ ఎంపీగా రిషి సునాక్ ఎన్నికయ్యారు. 2017 2019లలోనూ తిరిగి ఎన్నికయ్యారు. 2020 ఫిబ్రవరిలో బోరిస్ జాన్సన్ కేబినెట్ లో ఆర్థిక మంత్రిగా నియమితులై ఈ ఏడాది జులై వరకూ కొనసాగిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఏకంగా బ్రిటన్ ప్రధానిగా ఎంపికయ్యాడు.

# మొదటి రోజు 25 మందికి సర్టిఫికేట్ల వెరిఫికేషన్



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాటశాలల్లో పీజిటి, టిజిటి ఉపాధ్యాయ ఉద్యోగాలకు దరఖాస్తు చేసిన అభ్యర్థుల సర్టిఫికేట్ల వెరిఫికేషన్ మంగళవారం కలెక్టర్ కార్యాలయపు సమావేశ మందిరంలో ప్రారంభమైంది. మొదటి రోజు 25మంది అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తి చేసారు. పిజిటి ఆంగ్లం రెండు, హిస్టరీ రెండు, బయోలాజికల్ సైన్సు నలుగురు అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేసారు. టిజిటి తెలుగు ఐదు, ఆంగ్లము రెండు, గణితం నాలుగు, సైన్స్ ఆరు, సోషల్ ఒకటి అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేసారు.

ఈ వెరిఫికేషన్ లో గురుకులం కన్వీనర్ ప్రిన్సిపాల్ పిఎస్ఎన్ మూర్తి, ఇఎంఆర్ఎస్ కన్వీనర్ ప్రిన్సిపాల్ రమణా రావు, ప్రిన్సిపాల్స్ గణేష్, భాస్కర్రావు, బి. అన్నామణి, సిహెచ్ ప్రభాకర్, రెవెన్యూ అధికారి నాగ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# 2024 నాటికి అయోధ్యలో రామమందిరం సిద్ధం



**లక్నో:** అయోధ్యలో రామ మందిరాన్ని ఎప్పుడెప్పుడు దర్శిద్దామా అని ఎదురు చూస్తున్న వారికి ఆలయ బోర్డు శుభవార్త చెప్పింది. రామ లల్లా విగ్రహ ప్రతిష్ఠాపన అనంతరం 2024 జనవరి నుంచి ప్రజా సందర్శనకు అనుమతించడం జరుగుతుందని శ్రీరామ జన్మభూమి తీర్థ్ క్షేత్ర సభ్యుడు, ట్రస్టు ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ తెలిపారు.లక్నో: అయోధ్యలో రామమందిరాన్ని ఎప్పుడెప్పుడు దర్శిద్దామా అని ఎదురుచూస్తున్న వారికి ఆలయ బోర్డు శుభవార్త చెప్పింది. రామ లల్లా విగ్రహ ప్రతిష్ఠాపన అనంతరం 2024 జనవరి నుంచి ప్రజా సందర్శనకు అనుమతించడం జరుగుతుందని తెలిపారు.

# ఏపీలో మరో కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటు: 4 మండలాలతో చింతూరు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరో కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పడింది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో కొత్తగా చింతూరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తూ తాజాగా ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏటిపాక, చింతూరు, కూనవరం, వర రామచంద్రపురం మండలాలతో కలిపి చింతూరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేశారు.

ఇటీవల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వరద బాధితులను పరామర్శించేందుకు చింతూరు వెళ్లారు. ఈ సందర్భంలోనే స్థానికంగా డివిజన్ ఏర్పాటు ఆవశ్యకతను అక్కడి ప్రజలు ముఖ్యమంత్రికి తెలియజేశారు.

ఈ నేపథ్యంలోనే స్పందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చింతూరులో రెవెన్యూ డివిజన్ కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. తాజాగా ఆ హామీని నెరవేరుస్తూ కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జగన్ సర్కారుకు ధన్యవాదాలు చెబుతున్నారు.

రంపచోడవరంలోని నాలుగు మండలాలతో కలిపి చింతూరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేశారు. ఏటిపాక, చింతూరు, కూనవరం, వర రామచంద్రాపురం మండాలలతో చింతూరును రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

అల్లూరి సీతారామరాజు జిల్లాలో కొత్తగా ఏర్పడిన చింతూరుతోపాటు పాడేరు, రంపచోడవరం రెవెన్యూ డివిజన్లు ఉన్నాయి. ఇప్పటికే రాష్ట్రంలో కొత్త జిల్లాలు ఏర్పడటంతో మొత్తం జిల్లాల సంఖ్య 26కు పెరిగింది. ఏపీకి పరిపాలన రాజధాని కాబోతున్న విశాఖపట్నం రాష్ట్రంలోనే అతి చిన్న జిల్లా కాగా, ప్రకాశం జిల్లా అతిపెద్ద జిల్లాగా మారింది.

(మొదటి పేజీ తరువాయిలు)

### ఎయిర్ పోర్టు, గిరిజన విశ్వ విద్యాలయాలకు భూసేకరణ త్వరగా పూర్తి చేయండి

**చెరకు రైతులకు సరైన ధర చెల్లిస్తేనే చెరకు తరలింపు : మంత్రి స్పష్టీకరణ**

చెరకు రైతులకు నష్టం లేకుండా తగిన ధర చెల్లిస్తేనే సంకిలి చక్కర కర్మాగారానికి భీమసింగి, సీతానగరం చక్కెర ఫ్యాక్టరీల పరిధిలో ఈ సీజన్లో పండించే చెరకు తరలించే అంశాన్ని పరిశీలిస్తామని మంత్రి సంకిలి పారిస్ కర్మాగారం ప్రతినిధులకు స్పష్టం చేసారు. సంకిలి కర్మాగారం కు ఎప్పటి నుంచి చెరకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు, ఎంత ధర చెల్లిస్తున్నరనే అంశాలపై మంత్రి చక్కర కర్మాగారం ప్రతినిధులు, షుగర్ కెన్ అధికారులతో సమీక్షించారు. సీతానగరం పరిధిలో నవంబర్ 15న, భీమసింగి పరిధిలో నవంబర్ 16 నుంచి చెరకు తరలింపునకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. చోడవరం చక్కర కర్మాగారం రూ.2821 చెల్లించి రైతు పొలం వద్ద నుంచే తీసుకు వెళ్లేందుకు సిద్దంగా వున్నారని, ఆ స్థాయిలో ధర చెల్లిస్తేనే సంకిలి ఫ్యాక్టరీ కి ఈ ఏడాది తరలించడం జరుగుతుందని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ దీపిక, రెవిన్యూ డివిజనల్ అధికారులు ఎం.వి.సూర్య కళ, అప్పారావు, శేష శైలజ, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లు సుదర్శన దొర, పద్మలీల, రోడ్లు భవనాల శాఖ ఎస్.ఇ. విజయశ్రీ,, పంచాయతీరాజ్ ఎస్.ఇ. గుప్తా, విద్యుత్ పంపిణీ సంస్థ ఎస్.ఇ. చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

### మెగా జాబ్ మేళా నిర్వహించిన దక్షిణ మధ్య రైల్వే

విజయవాడ డివిజన్ అదృష్టమని అన్నారు. రిక్రూట్మెంట్ పరీక్షలో కఠోర శ్రమ, పట్టుదలతో ఉత్తీర్ణత సాధించి, కొలువులు పొందిన అభ్యర్థులను ఆయన అభినందించారు. వివిధ శాఖలకు చెందిన 194 మందికి నియామక పత్రాలను అందజేశారు. "రోజ్గార్ మేళా" యువత ఉజ్వల భవిష్యత్తుకు, వారి శ్రేయస్సుకు నాంది పలుకుతుందని ఆయన పేర్కొన్నారు. దీపాల పండుగ, దీపావళికి ముందు జాబ్ మేళాను ప్రారంభించిన గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దార్శనికతను ఆయన ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో వివిధ కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, తపాలా శాఖ అధికారులు, పత్రికా సమాచార కార్యాలయం, దూరదర్శన్, ఆకాశవాణి, కేంద్ర పన్నుల శాఖ-CGST, వివిధ బ్యాంకులకు చెందిన అధికారులు, ESI అధికారులు, సీనియర్ రైల్వే అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

### బ్రిటన్ ప్రధానిగా రిషి సునాక్ నియామకం

జవాబుదారీతనంతో వ్యవహరిస్తాం. మాటలతో కాకుండా చేతల ద్వారా ఈ దేశాన్ని ఏకతాటిపైకి తీసుకువస్తాం. బ్రిటన్ ఎదుర్కొంటోన్న సవాళ్లను అధిగమిస్తాం. ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. తప్పులు సరిదిద్దేందుకే బాధ్యతలు చేపట్టా. దేశంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. యూకే ప్రజల ఉన్నతి కోసం రాత్రింబవళ్లు శ్రమించి పనిచేస్తాం. మనం ఆర్థికంగా బలహీనంగా ఉన్నాం. అయినా సరే భవిష్యత్తు తరాలను రుణ ఊబిలో ఉంచబోం" అని ప్రధాని అధికారిక నివాసం డౌనింగ్ స్ట్రీట్ బయట రిషి మీడియాతో వ్యాఖ్యానించారు.

### 30న డైమండ్ హిట్స్ ఆధ్వర్యంలో ఎస్పీ బాలు సంగీత విభావరి

సాహితీ సాంస్కృతిక, సంగీత, రంగస్థల రంగాల్లో ప్రముఖుల్కెన వారిని అనకాపల్లిలో డైమండ్ హిట్స్ ద్వారా కార్యక్రమాలు నిర్వహించి వారిని ఘనంగా సత్కరించుకోవడం జరిగిందన్నారు. అలాగే నూతనంగా ఆయా రంగాల్లో ప్రవేశించిన ప్రతిభ గల వారిని గుర్తించి వారికి స్థానిక ప్రజలతో ఆశీర్వాదాలు అందజేయడం ఒక సాంప్రదాయంగా డైమండ్ హిట్స్ చేపట్టిందన్నారు. మంగళంపల్లి బాలమురళీకృష్ణ కచేరితో ప్రారంభమైన కార్యక్రమాలు నేటికి నిర్విరామంగా అనేక మంది ప్రముఖులు, నిష్ణాతులచే 43 ఏళ్లుగా కార్యక్రమాలు కొనసాగిస్తూ వస్తున్నామన్నారు. దీనిలో భాగంగా ఈ నెల 30వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు స్థానిక రింగురోడ్డు ఎన్టీఆర్ మార్కెట్ యార్డు ఎదురుగా గల పెంటకోట కన్వెన్షన్లో స్వరీయ ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం పేరుతో సంగీత విభావరి కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సంగీత విభావరిలో జూనియర్ బాలు గా పేరు పొందిన సినీ ప్లేబ్యాక్ సింగర్ చెన్నై వాసి రాము సమర్పణలో, మరోక సినీ ప్లేబ్యాక్ సింగర్ కుమారి నాదప్రియ హైదరాబాద్ వాసి వారి ఆర్కెస్ట్రా బృందం సభ్యులచే ప్రేక్షకాదరణ పొందిన పాటలను ఆలపించడం జరుగుతుందన్నారు. ఈ రకంగా స్వర్గీయ ఎస్పీ బాల సుబ్రహ్మణ్యంను వారి పాటల రూపంలో స్మరించుకొనేవిధంగా ఈ కార్యక్రమం రూపొందించడం జరిగిందన్నారు. ఈ సంగీత విభావరిలో డైమండ్ హిట్స్ సభ్యులు పాల్గొనాలని రత్నాకర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డైమండ్ హిట్స్ ట్రెజరర్ కర్రి దివాకర్, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ సిలపరశెట్టి బాబీ, విల్లూరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### 72వ వార్డులో అభివృద్ధి పనులపై శంకుస్థాపన

అనుపమ, దీప్తి, ఆదిలక్ష్మి, నాగమణి, సాయి వరలక్ష్మి, గాయత్రి , భవాని, పద్మ, సత్యనారాయణ, జివిఎంసి సిబ్బంది, చైతన్య నగర్ కాలనీ వాసులు, సచివాలయం సిబ్బంది మరియు వైఎస్ఆర్సిపి నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### 29న స్వరూపానందేంద్ర స్వామీజీ జన్మదినోత్సవం

వేద సభ తలపెట్టారు. తెలుగు రాష్ట్రాలయకు చెందిన ప్రఖ్యాత వేద పండితులు ఈ సభకు హాజరవుతారు. నాలుగు వేదాలు, వివిధ శాఖలతో కూడిన పండితులంతా వేద సభలో పాల్గొంటారు. ఉదయం కూపి స్నపనంతో వేడుకలు ప్రారంభమవు తాయి. అనంతరం తన ఇష్టదైవం సుబ్రహ్మణేశ్వర స్వామికి స్వరూపానందేంద్ర స్వామి విశేష అభిషేకం చేపడతారు. ఆ తర్వాత రుద్ర క్రమార్చన, హోమాలు, పాదపూజ, స్వరూపా నందేంద్ర అనుగ్రహ భాషణం, మహా పూర్ణాహుతి ఉంటాయి.

**రక్తదానం చేయాలని ఉత్తరాధికారి పిలుపు**

ఈ వేడరల్లో భాగంగా ప్రతి ఏటా వేలాదిమంది నిరుపేద మహిళలకు విశాఖ శ్రీ శారదాపీఠం చీరలు పంపిణీ చేస్తుంది. ఆ మేరకు మహిళలకు కూపన్లను అందజేస్తున్నారు. అలాగే భారీ ఎత్తున అన్నదానం చేస్తున్నారు. ఈ ఏడాది వికలాంగులు, వయో వృద్ధులకు ఉపకరణాలు పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే రోటరీ బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఆపదలో ఉన్న మానవ ప్రాణాలను కాపాడే రక్తాన్ని దానం చేయడానికి పీఠం భక్తులంతా ముందుకు రావాలని విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామి పిలుపునిచ్చారు. ఉదయం 9 గంటల నుంచి రక్తదాన శిబిరం ప్రారంభమవుతుందని తెలిపారు. తమ గురువుల జన్మదినోత్సవాన్ని వైదికంగా నిర్వహించేందుకు దేశవ్యాప్తంగా ఉన్న విశాఖ శ్రీ శారదాపీఠ పాలిత ఆలయాలు, ఆశ్రమాల్లో హోమాలు యాగాలు చేపడుతున్నామని వివరించారు. తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, హర్యానా, ఢిల్లీ రాష్ట్రాల్లోను పీఠం భక్తులు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్‌కు వర్ష సూచన



ఈ నెల 29 నుంచి ఏపీకి వర్ష సూచన ఉన్నట్ల వాతావరణం శాఖ తెలిపింది. సిత్రంగ్ తుపాను బంగ్లాదేశ్ వద్ద తీరం దాటి బలహీనపడిరది. అయితే, బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుందని చెప్పింది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడే అల్పపీడనంతో ఏపీలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ అల్పపీడనం అక్టోబరు 29 నాటికి శ్రీలంక, తమిళనాడు మధ్యన ఏర్పడనుందని, దీని ప్రభావం దక్షిణ కోస్తాంధ్రపై అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

సిత్రాంగ్ తుఫాను కారణంగా ఏపీ, తెలంగాణలో చలి తీవ్రత?పెరుగింది. తుఫాను ప్రభావంతో ఈశాన్య రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఒడిశా, పశ్చిమ బెంగాల్, అసోం, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మిజోరాం రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడుతున్నాయి. తుఫాన్ బీభత్సానికి ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. కాక్స్ బజార్ తీరం నుంచి వేల మందిని పునారావాస కేంద్రాలకు తరలించారు. 576 షెల్టర్లను సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు.

# వి-శాఖ సమాచారమ్

బుధవారం 26-10-2022


## నీతి కథ: సమయస్ఫూర్తి..

"మరో అవకాశం మన ఆలోచన వల్ల వస్తుంది"

ఒకానొకప్పుడు ఇటలీ దేశంలోని ఒక చిన్న పట్టణంలో ఒక చిరువ్యాపారి ఉండేవాడు. అతను పెద్ద మొత్తంలో ఒక వడ్డీ వ్యాపారికి బాకీ పడ్డాడు. ఆ వడ్డీ వ్యాపారి ముసలివాడు, కానీ చండశాసనుడు. తన వడ్డీ వసూలు కోసం ఎంత నీచస్థాయికైనా దిగజారగలడు.

ఒకసారి, వడ్డీ ఇవ్వడం ఆలస్యమయినందున, ఆ వడ్డీవ్యాపారి కోపంగా ఈ చిన్న దుకాణదారు ఇంటికి వచ్చాడు.

తన వడ్డీ సంగతేం చేశావని నిలదీసాడు. ఈ నెల దుకాణం సరిగా నడవనందున ఆదాయం చాలినంత లేదని, త్వరలో ఇచ్చేస్తానని నమ్మబలికాడు. ఆ ముసలివాడిని శాంతపరిచేందుకు మజ్జిగ తెమ్మని తన కూతురికి పురమాయించాడు. మజ్జిగతో వచ్చిన ఆ వ్యాపారి కూతుర్ని చూసిన ఈ వృద్ధ వడ్డీ వ్యాపారికి కళ్లు జిగేల్‌మన్నాయి. ఆ అమ్మాయి అద్భుతమైన అందగత్తె. తనను చూసిన ముసలివాడికి ఓ దుర్బుద్ధి పుట్టింది.

ఆ దుకాణదారుతో ఓ బేరం పెట్టాడు. 'నీ కూతుర్ని నాకిచ్చి పెళ్లి చేస్తే, నీ బాకీ మొత్తం రద్దు చేస్తా'నని స్పష్టం చేసాడు.

ఆ వ్యాపారి ముసలివాడిని అసహ్యంగా చూసాడు. అది గమనించిన వడ్డీవ్యాపారి, 'సరే నీకు రెండు అవకాశాలిస్తాను. ఏదైనా ఒకదానిని నువ్వు ఎంపిక చేసుకోవచ్చు. అవేంటంటే, రెండు గులకరాళ్లు ఒక సంచీలో వేస్తాను. ఒకటి నల్లది. రెండోది తెల్లది. మీ అమ్మాయి వచ్చి సంచీలోనుండి ఒక రాయిని బయటకు తీయాల్సివుంటుంది. నల్లరాయి వస్తే, నీ బాకీ రద్దవుతుంది. కానీ, మీ అమ్మాయిని నాకిచ్చి వివాహం జరిపించాలి. తెల్లరాయి వస్తే కూడా నీ బాకీ రద్దవుతుంది. అప్పుడు నీ కూతుర్ని కూడా నాకివ్వనవసరం లేదు' అని తేల్చాడు.

ఈ చిరువ్యాపారికి వేరే అవకాశం లేకపోవడం వల్ల ఈ ఒప్పందానికి 'సరే' అన్నాడు. ఆ అమ్మాయి గుండెల్లో రాయి పడింది. 'ఇదెక్కడి అన్యాయంరా భగవంతుడా. నాకేమిటి దారి? చివరకు ఈ ముదుసలి, ఆనాకారిని పెళ్లి చేసుకోవాలా?' అని బాధపడి, తర్వాత స్థిమితపడి పరిపరివిధాల ఆలోచించసాగింది.

ఇంతలో, ఆ వడ్డీవ్యాపారి వీరి ఇంటి ముందు ఉన్న గులకరాళ్ల దారి వద్దకు వెళ్లి, వంగి, అటూఇటూ చూసి రెండు గులకరాళ్లు తీసి సంచీలో వేసాడు. అతడు రెండు నల్లని గులకరాళ్లు తీసి సంచీలో వేయడం ఆ అమ్మాయి క్రీగంట చూసింది. ఆ వడ్డీవ్యాపారి వచ్చి సంచీని తెరిచి ఒక రాయిని తీయమన్నాడు. నిజానికి ఆ రెండూ నల్ల రాళ్లే. అనుకోకుండా వ్యాపారి కూతురు ముసలివాడి దుశ్చర్యను చూసింది. అయినా ఏమీ తెలియనట్లు ఓ పక్కన నిలబడిఉంది.

అప్పుడు ఆ ముసలివాడు తండ్రీకూతుళ్లను దగ్గరికి రమ్మని పిలిచాడు. 'అమ్మాయి. ఒక రాయి తీయి' అని సంచీని ముందుకు చాపాడు. 'నువ్వు కూడా చూడు' అని తండ్రిని కూడా అదిలించాడు.

ఇక్కడ ఇక ఆ అమ్మాయినిక మిగిలింది మూడే అవకాశాలు.

1. సంచీలోనుండి రాయి తియ్యడానికి నిరాకరించడం.
2. సంచీలోనుంచి రెండు రాళ్లు బయటకు తీసి ముసలివాడి అన్యాయాన్ని బయటపెట్టడం.
3. తెలిసి తెలిసి, తండ్రి అప్పు తీర్చడం కోసం సంచీలోనుండి ఒక రాయి బయటకు తీసి, అతన్ని పెళ్లి చేసుకుని, త్యాగం చేయడం.

ఇంతలో ఆ అమ్మాయికి మెరుపులాంటి ఆలోచన ఒకటి వచ్చింది. వెంటనే సంచీలో చేయిపెట్టి, ఒక రాయిని బయటకు తీసి, అదే జారిపోయినట్టుగా కిందకు దారిలో వదిలేసింది. ఆ ముసలివాడితో ఇలా అంది.

"అయ్యో.. నన్ను క్షమించండి. రాయి పొరపాటున జారిపోయింది. కింద అన్నీ గులకరాళ్లే. జారిపోయింది ఏదో తెలియడం లేదు కదా. అయినా పరవాలేదు. సంచీలో ఉన్నది బయటకు తీయండి. దాంతో కిందపడిందేదో తెలిసిపోతుంది కదా"

ఆ వృద్ధ వడ్డీవ్యాపారి కంగారు పడ్డాడు. మింగాలేక, కక్కాలేని పరిస్థితి. లోపల ఉన్నది బయటకు తీస్తే, కింద పడ్డది తెల్ల రాయి అని నిర్ధారించినట్లే. లేదూ నల్లరాయే అంటే, తన మోసం తెల్లారిపోతుంది. ఇక ఏం చేయలేక, ఏడ్వలేక నవ్వుతూ, ఆ దుకాణదారుడి బాకీ మొత్తం రద్దు చేసి వెళ్లిపోయాడు.

నీతి ఏంటంటే.. "ప్రతీ కష్టసమయాన్ని దాటడానికి ఓ ఉపాయం ఉంటుంది. విభిన్నంగా ఆలోచించడం ద్వారా ఆ ఉపాయం తడుతుంది. పరిస్థితులు కల్పించే అవకాశాలే కాక, మరో అవకాశం మన ఆలోచన వల్ల వస్తుంది"

# ఆటో కార్మికుల కడుపుకొట్టే ఈ చలానా జీవో రద్దు చేయాలి




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆటో కార్మికుల కడుపుకొట్టే ఈ చలానా జీవో నెంబర్ 21ని రద్దు చేయాలి ఏఐటీయూసీ ఆంధ్రప్రదేశ్ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ కోన లక్ష్మణ డిమాండ్ చేశారు. మంగళవారం ఆటో సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకుచోడవరం బస్ స్టాప్ వద్ద శ్రీ నూకంభికఆటో సంఘం, శ్రీ సిద్ధి వినాయక ఆటో సంఘాలు ఆధ్వర్యంలో ధర్నానిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో కార్మికులు కు పియఫ్, ఈ ఎస్ ఐ తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పక్క రోడ్లు వేసి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. అనకాపల్లి జిల్లాలో జాతీయ రహదారులు గ్రామీణ ప్రాంత మరియు పట్టణములో వీధి రోడ్లు పెద్ద పెద్ద గోతులు పడి చెరువులని తలంపించే విధంగా ఉన్నాయని అయినా సీఎం జగన్మోహన్ రెడ్డికి సీమ కొట్టినట్టు లేదని మండిపడ్డారు ప్రమాదకరంగా ఉన్న రోడ్లను పక్కాగా వేసి ప్రజలు ప్రాణాలకు రక్షణ కల్పిస్తూ ఆటో డ్రైవర్లకు జీవన ఆధారం చూపించాలని లేనిపక్షంలో దశల వారి ఆందోళన చేపడతామని హెచ్చరించారు ఆటో ఫెడరేషన్ కో. కన్వీనర్ కోరిబిల్లి జగదీష్ మాట్లాడుతూ భారీగా పెంచిన డీజిల్ పెట్రోల్ వంట గ్యాస్ ధరలను రద్దు చేయాలని. రవాణా శాఖ పాత ఆటోలు పై వేలాది రూపాయలు వేసిన గ్రీన్ టాక్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నగరంలో ఆటోలకు ఫోటోలు తీసి ఇస్తున్న పోలీస్ ఈ చలానా రద్దుచేసి ఆటో డ్రైవర్ ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఆందోళన చేపడుతావని హెచ్చరించారు కార్యక్రమంలోపెద్దిరెడ్డి. నాగేశ్వర రావు,కరణం. శ్రీనివాసరావు, లంక. సాయిరాం, తెల్లపోరోలు. నాగేశ్వారరావు కాకర. మోహన్, పోలవరపు. దుర్గ రావు, చిన్ని. అచ్చుతరావు, మాలిబాబు, గోపాల్ రావు, మాటూరు నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకుల మోసాలకు అంతులేకుండా పోతుంది



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 98 శాతం నెరవేర్చామని ప్రజలకు అబద్ధాలు చెబుతూ తమ మంత్రుల చేత శాసనసభ్యుల చేత వైసిపి పార్టీ శ్రేణులతో విస్తృతంగా ప్రచారం చేయడం జగన్ మోసాలకు అంతులేకుండా పోతుందని తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు విమర్శించారు. నాలుగు సంవత్సరాలు కావస్తున్న రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా వికేంద్రీకరణ ముసుగులో భూములను దోచుకోవడానికి దాచుకోవడానికి శ్రమిస్తున్నారు తప్ప హఠాత్తుగా ఉత్తరాంధ్ర పై ఒక్కసారిగా మంత్రులకు ప్రేమ పుట్టుకొచ్చిందని గతంలో మంత్రులుగా పని చేసిన బొత్స సత్యనారాయణ ధర్మాన ప్రసాదరావు ఉత్తరాంధ్రకి ఏం చేశారో ప్రకటన చేయాలని వెంకటరావు డిమాండ్ చేశారు. రైతు పక్షపాత ప్రభుత్వం మాదని చెప్పుకునే వైసిపి ప్రభుత్వం రైతులను ఏవిధంగా మోసంతో వంచించారో ఇచ్చిన హామీలను ఎలా ఎగ్గొట్టారో వివరంగా తెలియజేస్తున్నామని రైతు భరోసా ఏడాదికి 12500 ఇస్తామని ప్రకటన చేశారని కానీ అది 8500 మాత్రమే ఇస్తున్నారని తక్కిన 6000 కేంద్ర ప్రభుత్వం రైతు కిసాన్ యోజన పథకంలో ఇస్తున్న దాంతో కలిపి ఇస్తున్నారని జగన్ రెడ్డి ఇచ్చిన హామీల్లో 5000 రూపాయలు రైతులకు ఎగ్గొట్టారని అదే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అన్నదాత సుఖీభవ పేరుతో 68 లక్షల మందికి రాష్ట్ర ఖజానా నుండి ఏడాదికి 15000 ఇచ్చారని దానిని ఇప్పుడు 7500 కి తగ్గించి 45 లక్షల మందికి ఇస్తున్నారని వెంకటరావు విమర్శించారు. మూడు వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తానని వైసీపీ ప్రభుత్వం వచ్చి నాలుగో ఏడాదికా వస్తున్న మూడు పైసలు కూడా విదల్చలేదని. నాలుగు వేల కోట్లతో ప్రకృతి విపత్తుల నిధి ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి మడం తిప్పేశారు. ప్రతి నియోజకవర్గంలో ఒక కోల్డ్ స్టోరేజ్ గోడౌన్స్ ఏర్పాటు చేస్తామని,ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ప్రతి మండలంలో ఏర్పాటు చేస్తామన్నారని దానికి దిక్కు లేదు 6,ట్రాక్టర్ కు రోడ్ టాక్స్ టోల్ టాక్స్ లేకుండా చేస్తామని రైతులకు ఇచ్చిన హామీ గాలికి వదిలేసారని వెంకటరావు వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఇచ్చిన హామీలు ఒకటి కూడా అమల చేయకుండా 98 శాతం హామీలు నెరవేర్చమని చెప్పడం ఈ ప్రభుత్వానికి సిగ్గు ఎగ్గు లేకుండా మాట్లాడుతున్నారని వెంకటరావు వ్యాఖ్యానించారు. పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి బొడ్డేడ మురళితదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ తాకాశి జయంతి వేడుకలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** దివంగత డిసిఎంఎస్ మాజీ చైర్మన్ తాకాసి ఉమామహేశ్వరరావు జయంతి వేడుకలు సోమవారం స్థానిక తా కాశి వీధిలో ఘనంగా జరిగాయి. తాకాశివీధి పంచాయితీ పెద్దలు,ఆయన అభిమానులు, ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో పలువురు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి, ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ ఆయన అన్ని వర్గాల ప్రజలకు సుపరిచితుడని అజాతశత్రువుని ఎవరికి ఏ కష్టం వచ్చినా తన కష్టంగా భావించి ఆ సమస్య పరిష్కారానికి ముందుండే గొప్ప వ్యక్తి అని అన్నారు. అనంతరం 67వ జన్మదిన వేడుకలు వారి కుమారులు తాకాశి కన్నబాబు, తాకాశి చందు, చేతులు మీదుగా కేకును కట్ చేయించి 200 మంది నిరుపేదలకు దుప్పట్లు భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో పలకా రాము, బొలిశెట్టి శ్రీనివాసరావు, జాజుల రమేష్, ఎడ్ల త్రినాధరావు, శ్రీ రామదాసు గోవిందరావు ,విన్నకోట రాజాసతీష్, వై వినీత్, సకలా గోవిందరావు, తాడి రామకృష్ణ, తాకాశి సత్యందొర, బొండా శంకర్రావు, నల్లల రాజు, బేతి ఈశ్వరరావు, తాకాశి సూర్యారావు, తాకాశి కిషోర్ తాడి చక్రవర్తి, వానపల్లి కోటేశ్వరరావు, దొసపాత్రని సోములు, తాకాశి బాబు అభిమానులు, ఆ ప్రాంత యువకులు, ప్రజలు, పాల్గొన్నారు. అలాగే వైసిపి నేత జాజుల రమేష్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ వైద్య ఆలయం వద్ద రోగులకు సిబ్బందికి పళ్ళు రొట్టెలు పంపిణీ కార్యక్రమం జరిగింది.

# నరకాసురుని వధ ను ఆసక్తిగా తిలకించిన ప్రజలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో గవరపాలెంలో గంగిరెవు చెట్టు సమీపంలో ప్రసిద్ధి చెందిన పీలావారి గౌరీ పరమేశ్వరుల మహోత్సవాలలో భాగంగా దీపావళి పర్వదినం సందర్భంగా 15 అడుగుల నరకాసురు విగ్రహాన్ని బాణాసంచాతోతయారు చేశారు. దసరాకు, కోల్కత్తా,ముంబై వంటి పట్టణాల్లో రావణాసురుడు వద్ద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టుగానే అనకాపల్లిలో నరకాసుర భారీ విగ్రహాన్ని బాలసంచా తో ఏర్పాటుచేసి ప్రజలంతా దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్న సమయంలో సోమవారం రాత్రి 10 గంటలకు నరకాసున్ని దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంఘ గౌరవ అధ్యక్షులు కొణతాల రఘునాథ్, ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి హాజరై నరకాసుడు బొమ్మకు నిప్పు అంటించి నరకాసుని వధను నిర్వహించారు. శ్రీ గౌరీ పరమేశ్వరుల అమ్మవారి ఆలయ నిర్వాహకులు ఆలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు, తోడ పెద్దు సేవ ఏర్పాటు చేశారు.భారీ ఎత్తున బాణాసంచా వెలిగించారు. నరకాసురునివధ కార్యక్రమాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో, తెలుగుదేశం పార్టీ నేత మల్ల సురేంద్ర,, గౌరీ పరమేశ్వరుల ఆలయశాశ్వత చైర్మన్,భీమర శెట్టి వరహా నూకరాజు, అధ్యక్షులు భీమరశెట్టి వహలక్ష్మి నాయుడు, కార్యదర్శి బుద్ధ శివ, కోశాధికార్లు. బుద్ధ బల్లమ్మ నాయుడు, కొణతాల కృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు

## "దీపావళి పండుగ సందర్భంగా శ్రీ లక్ష్మీదేవి పూజలో పాల్గొన్న ఆర్ఐఎన్ఎల్ సీఎండీ అతుల్ భట్ మరియు డైరెక్టర్లు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ యొక్క ఫైనాన్స్, అకౌంట్స్ డిపార్ట్మెంట్ యొక్క కార్పొరేట్ ట్రెజరీ విభాగం సోమవారం విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ అడ్మినిస్ట్రేషన్ భవనంలో దీపావళి శుభ సందర్భంగా శ్రీ లక్ష్మి దేవి పూజను నిర్వహించింది. ఈ పూజా కార్యక్రమం లో అతుల్ భట్, సీఎండీ, ఆర్ఐఎన్ఎల్ డైరెక్టర్లు లక్ష్మీదేవికి ప్రార్థనలు చేశారు.

వి శాంత కుమార్, సిజిఎం & హెచ్ఓడి శ్రీ కె.వెంకటేశ్వర రావు, సీనియర్ కన్సల్టెంట్‌బీ బ్యాంకు అధికారులు, ఆర్ఐఎన్ఎల్ సీనియర్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అతుల్ భట్, సీఎండీ, ఆర్ఐఎన్ఎల్ కుటుంబసభ్యులకు, బ్యాంకు అధికారులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేసి,విశాఖ ఉక్కు కర్మాగార అభివృద్ధికి శ్రీ లక్ష్మి దేవి ఆశీస్సులు కోరారు.

## ఆగ్రో ఫారెస్ట్రీ వారిచే స్వచ్ఛతా కార్యక్రమం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్వచ్ఛతా ప్రత్యేక ప్రచారం 2.0 కార్యక్రమం లో భాగంగా ఆగ్రో ఫారెస్ట్రీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యం లో మొక్కలు నాటే కార్యక్రమం సెక్టార్-12 దగ్గర ప్రత్యేక స్వచ్ఛతా ప్రచారాన్ని నిర్వహించింది.

సహజ అటవీ & నేల సంరక్షణ కోసం వివిఎస్వి కొండవాలు ప్రాంతాల్లో 500 మొక్కలు నాటారు. ఇటువంటి ప్రదేశాల్లో మొక్కలు నాటడం సహజ వనరులైన మట్టి , నీరు, కొండలను పరిరక్షించడానికి ఎంతగానో దోహద పడుతుంది .ఈ ప్రత్యేక ప్లాంటేషన్ డ్రైవ్‌కు జిఎం వై చంద్రశేఖర్ నాయకత్వం వహించారు, ఆయన స్వయంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో ఆగ్రో - ఫారెస్ట్రీ విభాగం అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

## వైద్యో నారాయణహరి అనే పదాన్ని సీఎం నిజం చేశారు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** గ్రామాల్లో అనారోగ్య సమస్యలకు ఈ నూతన విధానం ద్వారా వైద్యుల సహాయంతో పరిష్కరించి, ఫ్యామిలీ ఫిజీషియన్ విధానంతో గ్రామాల్లో ప్రతి ఒక్కరికి పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించడమే సీఎం జగన్ లక్ష్యం అని మంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. దేవరాపల్లి లోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఫ్యామిలీ ఫిజీషియన్ విధానాన్ని మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజల పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 79 వార్డు పరిధి పాత అగనంపూడి లో 20 లక్షల నిధులతో . యస్. డబల్యూ కాలువలకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి 79 వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ పాల్గొని శంకుస్థాపన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ సింహాచలం, ఈ. ఈ. ప్రసాద్ బాబు, సచివాలయ సిబ్బంది వైయస్సార్సీపి నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా గవరపాలెం గౌరీ పరమేశ్వరుల నిలుపు మహోత్సవం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రసిద్ధి చెందినఅనకాపల్లి గవరపాలెం శ్రీ గౌరీపరమేశ్వరుల నిలుపు మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావు నాయ్డు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అంగరంగ వైభోగంగా నిర్వహింపబడింది. సాయంత్రం అమ్మవారి వరిదుబ్బు ను ముందు గా ఆలయానికి తీసుకురాగా అనంతరం మనోహర ఆర్కేడ్ దగ్గర నుండి పురవీధుల గుండా గౌరీపరమేశ్వరుల ప్రతిమ ను ఊరేగించి తెల్లవారుఝామున అమ్మవారి ఆలయంలో ప్రతిష్ఠించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొణతాల శ్రీనువాసరావు, కోశాధికారి కొణతాల నూకమహ లక్మి నాయుడు, ఆలయ ప్రతినిధులు కొణతాల మురళీకృష్ణ, పి.వి. రమణ, పి.వి. సత్యనారాయణ, దాడి కృష్ణ, కొణతాల కృష్ణంరాజు,బుద్ధ భూలోక నాయుడు, పొలిమేర శ్రీను, కె.యం. నాయుడు, గండేపల్లి మురళీ,పొలిమేర రవి,మళ్ళ రాజు,పెంటకోట లక్ష్మీనారాయణ, కొణతాల సురేష్, దాడి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందిస్తున్న గృహనిర్మాణ పనులు వేగవంతం చేసి నిర్మాణాలు పూర్తి చేయాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** బలిజిపేట మండలంలో మంగళవారం పర్యటించిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఏ ఒక్క పేద కుటుంబం కూడా ఇల్లు లేకుండా ఉండరాదు.అనే కృత నిశ్చయంతో ప్రభుత్వం లక్షలాది ఇళ్లను మంజూరు చేసిన ఫలితంగా నియోజకవర్గంలో గృహనిర్మాణ పనుల ప్రగతిపై ప్రత్యేక శ్రద్ధ కనపరిచినఎమ్మెల్యే అలజంగి జోగారావు మండలంలో గల చిలకలపల్లి గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన గృహాల నిర్మాణ పనులను మంగళవారం ఉదయం ప్రత్యేకంగా పరిశీలించడం జరిగింది. ఇంకా అక్కడక్కడా ఇల్ల నిర్మాణాలు ప్రారంభం చేయని లబ్ధిదారులు త్వరితగతిన గృహ నిర్మాణ పనులు ప్రారంభం చేసి పూర్తి చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులు అందరికీ కూడా ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని ఎవరికి ఏ సహాయం కావాలన్నా తనకి తెలియపరిస్తే అధికారులతో మాటలాడి చర్యలు తీసుకోవడం జరుగుతుంది కావున ఇల్లు లేని పేద వారు మన గ్రామంలో ఉండరాదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ సభ్యులు అలజంగి రవి కుమార్, సర్పంచ్ అలజంగి సుందరరావు, మండల పార్టీ అధ్యక్షులు పి మురళీ కృష్ణ, పిఎసియేస్ చైర్మన్ జీ పకేరు నాయుడు, వైసీపీ సీనియర్ నాయకులు తప్పిట ప్రసాద్, కే లక్ష్మణరావు, గుడివాడ జగన్, రవుతు రమణ, ఎస్ వాసుదేవరావు, జీ శ్రీరామ్, పి శ్రీరామ చంద్రు నాయుడు, కే వి అర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# "దైవం మానుష రూపేణ..."

"ఏవండీ, ఈరోజు కార్తీక సోమవారం, ఈ రోజైనా స్నానం చేసి కాఫీ తాగొచ్చు కదా" అంటూ బెడ్‌రూమ్‌లోకి వచ్చింది కమల.

అప్పటికి ఇంకా తెల్లవారలేదు. కళ్ళు విప్పి చూస్తే, ఎదురుగా చందన బ్రదర్స్ క్యాలెండరు(కాస్త పైనున్న దేవుడి బొమ్మ నా కెప్పుడూ కనబడదు). "అబ్బా, పొద్దున్నే ఏమిటే నీ నస! ఎలాగూ లేపేశావ్ కదా, వెళ్ళి కాఫీ పట్టుకురా" అన్నాను విసుగ్గా మంచం మీద దొర్లుతూ. 'సరే,మీఇష్టం' అంటూ వెళ్ళి పోయింది కమల.

దగ్గరలో ఉన్న శివాలయంలోంచి అయ్యప్ప భక్తుల భజన వినిపిస్తోంది. నేనెందుకు తగ్గాలనుకున్నాడో ఏమిటో వేంకటేశ్వర స్వామి గుడి లోంచి సుప్రభాతం రొటీన్‌గా వస్తోంది. నాకు నిద్రొస్తోంది, కానీ కమల గొడవతో లేవక తప్పలేదు.

ఇంతలో కమల కాఫీ తెచ్చి మంచం అంచున పెట్టి తీసుకోమంది. "ఏమిటీ, పాత రోజుల్లో పాలేరుకి పోసి నట్టు పోస్తున్నావు?" అన్నాను కొంచెం కోపం నటిస్తూ.

"నేను మడిగా స్నానంచేసి ఉన్నాను. మిమ్మల్ని ముట్టుకోకూడదు. లేచి కనీసం బట్టలు మార్చుకుని నన్ను కాస్త శివాలయం దగ్గర దింపారంటే పుణ్య మంతా మీదే" అంది కమల.

తనకి తెలుసు, నేను గుడికి రానని! తనలో ఉన్న గొప్పతనం ఏంటంటే తన నమ్మకాల్ని నామీద రుద్దదు. నేను కూడా తనని ఏమీ మార్చాలనుకోను. ఎంత భార్యాభర్తలైనా, ఎవరి ప్రైవసీ వాళ్ళకి ఉండాలని నమ్ముతాను. లేచి ప్యాంట్ వేసుకుని కారు తీసి హారన్ కొట్టాను త్వరగా రమ్మని.

కమల పరుగుపరుగున వచ్చి జాగ్రత్తగా నన్ను ముట్టుకోకుండా ముందు సీట్లో కూర్చుంది. తలంటు పోసుకుని పట్టు

చీర కట్టుకుందేమో విరిసిన మందారం లా ఉంది కమల. అలాగే ఆమెకేసి చూస్తూ ఉండిపోయాను.

"సర్, కొంచెం ముందుకి చూసి డ్రైవ్ చేయండి" అంది కమల నవ్వుతూ.

ఆమెని గుడి దగ్గర దింపేసి కార్లోనే కూర్చున్నాను. "చాలా రష్‌గా ఉంది, త్వరగా రా" అన్నాను విసుగ్గా.

"అలాగే. పంతులుగారు నాకు బాగా తెలుసు. ఐదు నిమిషాల్లో వచ్చేస్తాను" అంది కమల కారు దిగి, పళ్ళూ పూలూ కొబ్బరికాయ కొంటూ.

టైమ్ అప్పటికే 5.30 అవుతుంది. క్యూలో దాదాపు వెయ్యిమంది దాకా ఉన్నారు. అంతలో మా కొలీగ్ , వాళ్ళ ఆవిడా లైన్లో కన్పించారు. కమల వాళ్ళని పలకరిస్తోంది. 'ఆయన రాలేదా' అని అడుగుతున్నట్లున్నారు, కార్లో కూర్చున్న నన్ను చూపించి నవ్వుతూ ఏదో చెప్తోంది.

ఆ లైన్లో ఉన్నవాళ్ళని చూస్తే జాలే స్తోంది. ఎముకలు కొరికే చలిలో గంటల తరబడి నిలబడే వాళ్ళ ఓపిక చూస్తే ఈర్ష్యగా ఉంటుంది. నేను కూడా ఒకటి రెండుసార్లు ట్రై చేశాను. కానీ, నాకేమీ తేడా కనిపించలేదు. ఎటువంటి డివైన్ ఫీలింగూ రాలేదు. అందులో కచ్చితంగా నాకంటే తెలివైనవాళ్ళూ ఉంటారు. ఏముంది అంతగా, నాకెందుకు అలాంటి అనుభూతి కలగటంలేదు? ఆ చలిలో వేడి వేడిగా టీ తాగితే బావుంటుందనిపించింది. కారు వదిలి వెళ్ళే పరిస్థితి లేదు. చాలా చిరాగ్గా ఉంది. ఇంతలో 'భవాని మాల' వేసుకున్న ఒక పాతికేళ్ళ కుర్రాడు నా కారు పక్కనుంచి బండిమీద వెళ్తూండగా వాడి బండి నా కారు బంపర్‌ని చిన్నగా రాసుకుంది.

అంతే, ఒక్కసారి నా బద్ధకం అంతా వదిలిపోయింది. వెంటనే కారు దిగి వెనక్కి వెళ్ళి చూశాను. బంపర్ మీద చిన్న స్క్రాచ్ పడింది. నాకు చిర్రెత్తు కొచ్చింది. అసలే చలికాలం, లేట్‌నైట్ పార్టీ హ్యాంగ్‌ఓవర్‌తో హాయిగా దుప్పటి ముసుగేసుకుని పడుకోవాల్సిన నేను- ఇలా కారులో నాకు నచ్చని వాతావరణంలో విసుగెత్తిపోతున్న నాకు ఆ స్క్రాచ్ చూసేసరికి ఒళ్ళు మండి పోయింది. అంతే, ఆ కుర్రాడు చెప్పేది వినకుండా లాగి వాడి చెంప మీద ఒక్కటిచ్చాను. వూహించని నా చర్యకి ఆ కుర్రాడు బిత్తరపోయాడు.

'సర్,తప్పయిపోయింది, క్షమించండి సార్'అంటూ ఏడుపు అందుకున్నాడు. అప్పటికి కానీ నా కోపం, అహం తగ్గ లేదు.

ఇంతలో అక్కడున్న మిగతా భక్తులంతా గుమిగూడి "వదిలేయండి సార్,పాపం దీక్షలో ఉన్నాడు" అన్నారు.

అంతే, మళ్ళీ నాకు చిర్రెత్తుకొచ్చింది. "దీక్షలోఉంటే, ఇలా అందరి కార్ల మీద పడిపోతాడా,వాడిదేంపోయింది,డొక్కు బండొకటి వేసుకొచ్చి వూరుమీద పడి పోతాడు. ఇప్పుడీ స్క్రాచ్ తీయించా లంటే నాకు పదివేలు వదులుతుంది" అన్నాను కోపంగా.

ఆకుర్రాడు భయంభయంగానే "సర్, నా దగ్గర రెండువేలు ఉన్నాయి. మీరు ఏమీ అనుకోకపోతే..." అంటూ ఏదో నసిగాడు.

"ఏడిశావ్, రెండువేలతో అయిపోడానికి ఇది నీలా డొక్కుబండి కాదురా" అంటూ వాడి చేతిలోంచి రెండువేలు లాక్కున్నాను.

మేనేజ్‌మెంట్ కోర్సు చేసినవాడ్ని, ఎటువంటి అవకాశం వదల కూడదన్నది మొదటి పాఠం కదా.

పక్కనున్న కొబ్బరికాయల కొట్టువాడు ఏదో చెప్పబోతుండడం చూసి, "చూడు స్వామీ,మేటర్ అయిపోయింది. నువ్వేం పెదరాయుడు తీర్పులు ఇవ్వక్కర్లేదు" అంటూ విసురుగా కారులో కూర్చుని లాక్ చేశాను.

ఇంతలో కమల వచ్చింది. ఆ విసుగంతా ఆమెమీద చూపిస్తూ "ఇంతసేపా, నేను నీలా ఖాళీగా లేను. అవతల నా గురించి ఆఫీసులో ఎంతమంది వెయిట్ చేస్తారో తెలీదా?" అంటూ అరిచాను.

కమల సారీ చెప్తూ "పదండి వెళ్దాం" అంది. అదే ఆమెలో గొప్పతనం. నేనెంత అరిచినా నవ్వుతూనే ఉంటుంది.

ఇంటికొచ్చాం. నేను స్నానంచేసి బట్టలేసుకుని డైనింగ్‌టేబుల్ దగ్గరికి వచ్చాను టిఫిన్ కోసం. వంటింట్లోంచి కమల వస్తూ "ఏమండీ, ఈరోజు ఉపవాసం ఉంటే, కోటి ఉపవాసాలు చేసిన పుణ్యం వస్తుందట. మీరు కూడా ఉండొచ్చు కదా" అంది ఆశగా.

"చూడూ,ఇవన్నీ నావల్ల కాదు. నేను చేసే పనిని నమ్ముతాను. నా పనే నాకు అన్నీ. అదే లేకపోతే నీకు రోజూ ఉపవాసమే, అర్థం అయిందా? ఇలాంటి పిచ్చిపిచ్చి సలహాలు ఇవ్వటం మాని తొందరగా టిఫిన్ పెట్టు. ఇప్పటికే లేట్ అయింది" అంటూ అరిచే సరికి ఒక్కసారిగా భయపడిపోయి అప్పటికే రెడీగా ఉన్న టిఫిన్ పెట్టేసింది. నేను అరిచేటప్పుడు అవతలివాళ్ళ కళ్ళల్లో భయం అంటే నాకు చాలా ఇష్టం. నాకున్న ఈ లక్షణం వల్ల ఈ ఉద్యోగం వచ్చిందో లేక ఈ ఉద్యోగం వచ్చాక ఈ లక్షణం అలవడిందో చెప్పడం కష్టం. టిఫిన్ చేసి బీపీ మాత్ర వేసుకుని ఆఫీసుకి బయలుదేరాను. నా హోదాతో పాటు పెరిగిన కవలలు అహం, రక్తపోటు. నాకు వేరే ఎటువంటి ప్రాబ్లమ్స్ లేవు. బహుశా అందుకేనేమో నేను దేవుడు వూసెత్తను.

"సర్" కాఫీ ఇస్తూ నసిగాడు ప్యూన్ అప్పారావు.

"ఏంటి చెప్పు" అన్నాను ఫైల్ చూస్తూ విసుగ్గా. నాకు తెలుసు అతనికి లీవ్ కావాల్సినప్పుడే అలా నసుగుతాడని.

" తిరుపతి వెళ్ళాలిసర్,రెండురోజులు లీవ్ కావాలిసర్" అన్నాడు వినయంగా.

"పోయిన నెలేగా వెళ్ళావు, మళ్ళీనా!" అన్నాను ఆశ్చర్యంగా.

"అప్పుడు వెళ్ళింది పెద్దతిరుపతి సర్. ఇప్పుడు వెళుతున్నది చిన్న తిరుపతి సర్" అన్నాడు అప్పారావు. అలా చెప్తున్నప్పుడు వాడి కళ్ళల్లో ఒక రకమైన తన్మయత్వం.

"అప్పారావ్,ఇప్పటికే చాలా అప్పుల్లో ఉన్నావు. మళ్ళీ ఎందుకీ అదనపు ఖర్చు... వెళ్ళకపోతే ఏమవుతుంది?" అన్నాను సానుభూతి నటిస్తూ. వాడు లేకపోతే నాకు మంచినీళ్ళు కూడా ఇచ్చేవాడుండడు ఆఫీసులో. అదీ అసలు బాధ.

"భలేవారు సర్, ఓసాధారణ ప్యూన్‌ని అయినా నాకు అవసరానికి అప్పు పుడుతోందంటే, అన్ని అప్పులున్నా హాయిగా నిద్రపడు తోందంటే... అదంతా ఆ భగవంతుడి మీదున్న నమ్మకమే సార్" అన్నాడు అప్పారావు. అతని మాటలో, కళ్ళల్లో అదో రకమైన తృప్తి.

"సరే, నీ ఇష్టం" అంటూ అతన్ని పంపించేశాను. అంతకన్నా ఎక్కువ వినటం ఇష్టంలేదు నాకు.

ఆరోజు సాయంత్రం క్లబ్‌లో ఉదయం గుడి వద్ద జరిగిన విషయం ఫ్రెండ్స్ అందరికీ చాలా గర్వంగా చెప్పాను. ఆ కుర్రాడ్ని ఎలా భయపెట్టిందీ, వాడిచ్చిన రెండువేలలోకేవలం పదిహేను వందల తో రిపేర్ చేయించి ఐదొందలు ఎలా మిగిల్చిందీ చెప్తూ ఉంటే ఎందుకో ఎక్కువమంది నుంచి చాలా తక్కువ రెస్పాన్స్ వచ్చింది. బహుశా నా తెలివికీ వాళ్ళ కుళ్ళుకీ ఎప్పుడూ ఉండే అధిపత్య పోరేమో! నవ్వుకున్నాను.

ఆమర్నాడు ఉదయం మాఅబ్బాయి ఇంజినీరింగ్ ఫస్ట్ ఇయర్ టర్మ్ ఎండ్ ఎగ్జామ్‌కి వెళ్ళే సమయం. ఎగ్జామ్ తొమ్మిది గంటలకి. ఎనిమిదింటికి బయలుదేరాం. వచ్చే ఆదివారం ఫ్రెండ్స్ తో వెళ్ళబోయే పిక్నిక్‌కి సంబంధించిన ప్రోగ్రామ్ వాట్సాప్ గ్రూప్‌లో చాటింగ్ జరుగుతోంది. అది ఆపటం ఇష్టంలేక, మావాడ్ని కారు తీయమన్నాను. లైసెన్స్ లేకపోయినా వాడు బాగానే నడుపు తాడు కారు. కారు నెమ్మదిగా వెళ్తోంది. ఇంటి దగ్గరలో ఉన్న పోలమాంబ గుడి దాటుతూ ఉండగా అప్పుడు జరిగిందా సంఘటన. మావాడు కారు సడన్‌గా లెఫ్ట్ కి తీయటం, మా కారుకి లెఫ్ట్ లో వెళ్తున్న బైక్‌కి తగలడం, ఆ బైక్ మీద ఉన్న ఇద్దరు మనుషులూ తూలి గుడి పక్కన పార్క్ చేసి ఉన్న బండిమీద పడటం, ఆ బండి కాస్తా పక్కనే నిలబడి ఉన్న ఒక పాతికేళ్ళ యువతి మీద పడటం... ఇవన్నీ బహుశా ఒక ఇరవై సెకన్లలో జరిగిపోయాయి. అంతే, ఒక్కసారి ఫోన్‌లోంచి బయటకి వచ్చిన నేను ఆదృశ్యం చూసి వణికిపోయాను. ఇది చాలా పెద్ద క్యాజువాల్టీ అని నా అనుభవం చెప్తోంది. జరగబోయే అవమానాలూ ప్రమాదాలూ ఎలా తప్పించుకోవాలా అని నా బ్యూరోక్రాటిక్ బ్రెయిన్ చకచకా ఆలోచిస్తోంది. అక్కడ నుంచి పారిపోయే అవకాశం లేదు. నా వేళ్ళు ఫోన్‌లోని పోలీస్ ఫ్రెండ్స్ నంబర్ల కోసం వెతుకుతున్నాయి. మా అబ్బాయి ఐతే దాదాపు స్పృహ తప్పిపోయాడు. ఒకపక్క ఎగ్జామ్ టైమ్ అయిపోతోంది. వాడు మైనర్. డ్రైవింగ్ లైసెన్స్ లేదు. వాడికి కారు ఇచ్చినందుకు నామీద అదో కేసు. ఒక్క మనిషికి ఇన్ని కష్టాలా? కొంపదీసి ఇదంతా దేవుడి పరీక్షా? ఛఛ, నేనేమిటీ ఈ ఆలోచనేమిటీ? వెంటనే సర్దుకున్నాను. ఇంతలో జనం మొత్తం మూగేశారు.

"ఆ కారువాడ్ని పట్టుకోండి" అంటున్నారెవరో.

ఇక లాభంలేదు అనుకుని నెమ్మదిగా వాళ్ళకేసి వెళ్ళాను. "సారీ అండీ, మా అబ్బాయి ఎగ్జామ్‌కి టైం అయిపోతోంది, ఆతొందర్లో.."అంటూ నసిగాను మొహం లో ఎక్కడలేని దైన్యం తెచ్చిపెట్టుకుని.

బండి మీద ఉన్న ఇద్దరూ అయ్యప్ప మాల వేసుకుని ఉన్నారు. నడివయసు ఉంటుంది. ఒకడికి చెయ్యీ, ఒకడికి కాలూ బాగా చెక్కుకుపోయాయి. ఇక ఆ అమ్మాయి పరిస్థితి మరీ ఘోరం. భర్త కొబ్బరికాయ కొనడానికి వెళ్ళినట్టున్నాడు. ఆమె వాళ్ళ బండి దగ్గర వెయిట్ చేస్తోంది. ఆ బండే ఆమెమీద పడి పోయింది. ఎవరో నెమ్మదిగా బండి లేపారు. ఆమెను లేపి గట్టుమీద కూర్చో పెట్టారు. ఆమె షాక్‌లో ఉంది. కళ్ళు తిరుగుతున్నాయి. ఎవరో మొహంమీద నీళ్ళుచల్లారు.నెమ్మదిగా కళ్ళువిప్పింది.

ఎవరో అంటున్నారు "అమ్మా, మీవారిని పిలవండి. ఆ కారువాడ్ని వదలకండి. ముందు హాస్పిటల్‌కితీసుకెళ్ళమనండి. ఆ తర్వాత పోలీస్ కంప్లైంట్ ఇవ్వండి. బాబూ, మీరు కూడా హాస్పిటల్‌కి వెళ్ళండి. కంప్లైంట్ ఇవ్వండి" అని బండిమీద నుంచి పడిన ఆ ఇద్దరికీ కూడా చెప్తున్నారు.

నాకెందుకో మొట్టమొదటి సారి భయంవేసింది. వాళ్ళకి తగిలిన దెబ్బల గురించో, హాస్పిటల్ బిల్ గురించో, పోలీసు కేసు గురించో కాదు, ఆ అమ్మాయి పరిస్థితి చూస్తే- ఆమె కొత్త పెళ్ళికూతురిలా ఉంది. ఎందుకో వాళ్ళ ఆయనవస్తే నన్నులాగి కొడతాడేమోనని ఒక గట్టి నమ్మకం. అదే జరిగితే, నా పరువేం కావాలీ, నాఅహం ఏంకావాలీ, నా హోదా ఏం కావాలి?

అప్పుడు జరిగిందా సంఘటన- పడిపోయిన ఆ ఇద్దరు అయ్యప్పలూ లేచి, ఒళ్ళు దులుపుకున్నారు. ఆ అమ్మాయి దగ్గరకి వచ్చారు. "అమ్మా, మీకెలా ఉంది?" అడిగారు.

ఆ అమ్మాయి వాళ్ళిద్దరికేసి చూసి, అంత నొప్పిలోనూ వాళ్ళకి నమస్కారం పెట్టింది."స్వామీ,నేనుబాగానే ఉన్నాను, మీకేం దెబ్బలు తగల్లేదు కదా. మీరు పూజకి వెళ్తున్నట్టున్నారు. జాగ్రత్తగా వెళ్ళండి" అంది.

వెంటనే వాళ్ళిద్దరూ నాకేసి తిరిగి "సర్, మాకేం పెద్ద దెబ్బలు తగల్లేదు.ఆ స్వామి దయవల్ల ఆ అమ్మాయి కూడా బానే ఉందట. మీరు బయలుదేరండి. అబ్బాయి పరీక్షకి వెళ్తున్నట్టున్నారు. తొందరగా వెళ్ళండి" అన్నారు.

ఇంతలో పక్కనుంచి ఎవరో అంటు న్నారు "అమ్మా, చూసుకోండి. ఒకసారి కారతను వెళ్ళిపోతే, ఆ తర్వాత హాస్పిటల్‌కి వెళ్ళవలసి వస్తే బిల్లు మీరే ఇచ్చుకోవాలి. కనీసం మీ ఆయన వచ్చేవరకూ అయినా అతన్ని ఆపండి" అంటున్నారు.

అయినా, ఆ అమ్మాయి "ఏం ఫర్వాలేదండీ, నేను బాగానే ఉన్నాను. ఆయన్ని వెళ్ళనివ్వండి" అంది నవ్వుతూ అంత బాధలోనూ.

ఇంకొక్క క్షణం ఆలస్యం చేయకుండా అక్కడ్నుంచి పరిగెత్తమంటోంది బుద్ధి. ఉండమంటోంది మనసు. మొట్ట మొదటి సారి నా మనసు గెలిచింది. వెంటనే ఆ ఇద్దరు అయ్యప్ప భక్తుల చేతులూ పట్టుకున్నాను. మనస్ఫూర్తిగా "క్షమించండి" అన్నాను.

"అయ్యో, ఏం ఫర్వాలేదు సర్, మీరు వెళ్ళండి" అన్నారు వాళ్ళు. అప్పుడు ఆ అమ్మాయి దగ్గరకి వెళ్ళాను.

"అమ్మా, నన్ను క్షమించు. నావల్ల చాలా పెద్ద ప్రమాదం జరగబోయింది. ఎందుకైనా మంచిది హాస్పిటల్‌కి వెళ్దాం పదండి" అన్నాను.

"నాకేం కాలేదు సర్, మీరు వెళ్ళండి. మీ అబ్బాయి పరీక్ష టైమ్ అవుతున్నట్లుంది" అంది నవ్వుతూ.

అక్కడనుంచి మావాడ్ని కాలేజీలో దింపి ఇంటికి వచ్చాను. మనసులో ఏదో మధనం... గుండెల్లో ఎక్కడో అలజడి. ఉన్నచోట నిలబడలేక పోతున్నాను. ఎందుకో ఒకసారి పూజ గదిలోకి వెళ్ళాలనిపించింది. కమల అక్కడ కూర్చుని ఏదో పుస్తకం చదువు కుంటోంది. చప్పుడు చేయకుండా వెళ్ళి నుంచున్నాను. మొదటిసారి దేవుడి విగ్రహంకేసి చూశాను. ఎందుకో దేవుడు నవ్వుతున్నట్టనిపించాడు.

గబగబా కారు తీసుకుని పొద్దున కమలని తీసుకెళ్ళిన శివాలయానికి వెళ్ళి కారాపి, కొబ్బరికాయలు అమ్మేవాడి దగ్గరకి వెళ్ళాను.

"బాబూ!" పిలిచాను.

"చెప్పండి సార్" అన్నాడు కొట్టువాడు.

"గుర్తుందా, పొద్దున ఒక కుర్రాడు నా కారుని గుద్దాడు. నేను అతన్ని ... కొట్టాను."

నేను పూర్తిచేసేలోగానే అతనన్నాడు "అవును సర్, చెప్పండి" అన్నాడు.

"ఆ కుర్రాడు ఎవరో నీకు తెలుసా?" అడిగాను.

"తెలుసు సార్. ఆ విషయమే నేను మీకు చెప్పబోయాను. మీరు వినలేదు. ఆ కుర్రాడు ఇంజినీరింగ్ చదివాడు. ఎక్కడో ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్నాడు. సాయంత్రంపూట పేటలో కుర్రాళ్ళందరికీ ఉచితంగా ట్యూషన్ చెప్తుంటాడు సర్. పోయిన నెలలో అమ్మగారు గుడిలో నీరసానికి కళ్ళు తిరిగి పడిపోతే, ఈ కుర్రాడే అమ్మగార్ని దగ్గరుండి హాస్పిటల్‌కి తీసుకెళ్ళి, తగ్గాక ఇంటిదగ్గర దింపాడు సర్. చాలా మంచోడు సర్, వదిలేయండని పొద్దున మీకు చెప్పబోయాను. మీరేమో... " అన్నాడతను మొహమాటంగా.

అంతకుమించి అనకపోవటం అతని గొప్పతనం. చదువు వేరు, సంస్కారం వేరు. నాకేమనాలో అర్థం కాలేదు. వెంటనే షూస్ కారులోనే విప్పి గుళ్ళోకి పరిగెత్తాను. లోపలఏంచేయాలో నాకు తెలియదు. పంతులుగారు ఏదో అడుగుతున్నారు"అర్చనా, అభిషేకమా వ్రతమా"అని. నాకు అవేమీతెలియవు. అలా దేవుణ్ణే చూస్తూ ఉండిపోయాను. దేవుడు నవ్వుతున్నాడు. బయటికి వచ్చి రావిచెట్టు కింద కూర్చున్నాను. అప్పుడు మొదలైంది నాలో ఆలోచనల సునామీ.

ఒకవేళ అందరూ నాలానేఉండుంటే?బలిష్టంగా ఉన్న పాతికేళ్ళ ఆ కుర్రాడు పొద్దున నన్ను తిరిగి కొట్టుంటే..? ఆ తర్వాత గుడి దగ్గర మేము చేసిన యాక్సిడెంట్‌కి వాళ్ళు నా కాలర్ పట్టుకు నాలుగుతన్ని, ఆతర్వాత కేసుపెట్టుంటే? నా భార్యకి కూడా దేవుడంటే నమ్మకం లేకుంటే, నా అహంకారాన్ని ఆమె భరించేదా? అన్ని అప్పులున్న అప్పారావు నాకంటే సంతోషంగాఉండ గలుగుతున్నాడంటే..? ఎన్నో ప్రశ్నలు.

ఒక్కటే సమాధానం... గుళ్ళో దేవుడి చిరునవ్వు!

సివిల్ సర్వీస్‌ఎగ్జామ్‌లోకష్టమైన ప్రశ్నకి సమాధానం దొరికినప్పుడు కలిగిన రిలీఫ్.

దైవమంటే విగ్రహంకాదు, మనలోని నిగ్రహం. దైవమంటే మాయ కాదు, మనకందే సాయం. భక్తంటే కాలక్షేపం కాదు, ఏకాగ్రత... మనకొకరున్నారనే భద్రత... మనలోని అహాన్ని గ్రహించే ఒక గ్రాహకం.

బయటికి వచ్చి కొబ్బరి కాయల కొట్టతనికి రెండువేలూ, నా విజిటింగ్ కార్డూ ఇచ్చి, పొద్దున నేను కొట్టిన కుర్రాడికి ఇచ్చి అతన్ని ఫోన్ చేయమని చెప్పాను.

ఒంట్లో ఉన్న బరువంతా దిగిపోయి, నెమ్మదిగా నడుచుకుంటూ ఇంటికి బయల్దేరాను. కారుదేముంది, ఎప్పుడైనా తెచ్చుకోవచ్చు. తీరు మార్చుకోవడం కష్టం కానీ.ఆరోజు నుంచి నాకెప్పుడూ క్యాలెండరులో 'చందన బ్రదర్స్' పేరు కనబడలేదు- స్వామి చిరునవ్వు తప్ప.


**SITUATION VACANT**

Medical representative for 41 yrs old reputed organizagtion at Vizianagaram. Call :8685663763

**DRY FRUITS**

Sri Lalithambika "Nutri Home DRY FRUITS. Badam Rs.680/- Cashew Rs. 680/- Call :7680039666

**REQUIRED**

COOK (Male / Female) for hostel at Vizianagaram. Call :9177734568

**FOR SALE (HOUSE)**

145Sqrd Individual house available at Babametta, Vizianagaram. Call :8500528021

**FOR SALE (SITE)**

150Sqft 24x60 North facing site at Padmavathi nagar, near Sachivalayam, Vizianagaram Call :8500528021

**FOR SALE (HOUSE)**

22x48 North facing Individual house available at Babametta, Vizianagaram. Call :8500528021

**Flat For sale:**

BS Layout, Seethammadhara, Near Port stadium East gate."Only 3 floors. Each floor 2 flats only. Over twenty years old. UDS.50.37 sq yds."Lift facility with two scooters parking. Rs. 55 lakhs contact: Sastry 9848197197

**Flat For sale**

Babametta 2000 sft south faceing 1 fllor trible bed room aviable if u want pls call me my contact no 8500528021

**Flat For sale**

Phool bag area 40×60. 267 sqd West facing .only 16500 any interest **call me now 8500528021**

**Flat For sale**

Prakruti Realesate YSR nagar.vuda bit South facing 36×45-180sqd just 9500

**Flat For sale**

VUDA PLOT SALE AT PM PALEM VIZAG""Location : Siddartha Nagar layout"Pm palem to Baba college Road."Pm.palem Last Busstand near."North Facing"160 Sqyds "Sqyd @50000/ site rate Negotiable."Ready for construction " Contact"MN Real Estate"9441114657

**Flat For sale**

1360 sq feet . Sai ratana highest.3bhk celling.. cobordes.. 1st floor.101.. Beside MH school.vizianagram.

**Flat For sale**

85 cents"Per cent 3 lakhs"East facing "Sangivalasa,tagar apuvallasa" Contact No: 8500528021

**Flat For sale**

Site for sale at roluguntla 30 acres with cachew trees (7 lakhs income this year) and coconut trees with farm house "Rs.35lakhs per acre

**Flat For sale**

Babametta individual house 130 sqrd west faceing if u want pls call me my contact no 8500528021

**Flat For sale**

Padmavathi nagar 200 sqrd east faceing if u want pls call me my contact no 8500528021



# ప్రజా సమస్యలు పరిష్కరించండి లేకుంటే ప్రజాగ్రహం తప్పదు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అద్వానంగా ఉన్న రోడ్లను బాగు చేయాలని, మంచినీటి సౌకర్యం కల్పించాలని, జీవీఎంసీలో జరుగుతున్న అవకతవకలపై చర్యలు తీసుకోవాలని అన్ని ప్రజా సంఘాలు ఉద్యమాలు చేపట్టిన ప్రజాప్రతినిధులకు చీమకుట్టి నట్టు కూడా లేదని మున్సిపల్ వైస్ చైర్మన్ విల్లూరి పైడారావు ఆవేదన వ్యక్తపరిచారు.గత మూడు సంవత్సరాలుగా అధికార పార్టీ నాయకులు చేసిన ప్రకటనలెన్ని, చేసిన పనులు ఎన్నో ప్రజలకు వివరించవలసిన అవసరం ప్రజాప్రతినిధులకు ఉందని పైడారావు అన్నారు. మూడు సంవత్సరాల నుంచి అన్ని ప్రజా సంఘాలు అనకాపల్లిలో రోడ్ల గురించి గానీ త్రాగు వాటర్ గురించి కానీ టౌన్ ప్లానింగ్ మున్సిపల్ రెవెన్యూ డిపార్ట్మెంట్ లలో అవకతవకలు, దోమల నివారణ , ముఖ్యంగా మున్సిపల్ ఆఫీస్ దగ్గర కంపోస్ట్ యార్డ్ గురించి స్టేషన్ రోడ్డు అభివృద్ధి గురించి గానీ పూల్ బాగ్ రోడ్ అభివృద్ధి గురించి ఇలా చెప్పడానికి ఎన్నో సమస్యలు గాని ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదు అని విమర్శించారు.ఏ సమస్యలు పరిష్కారం కాకప్రజలు నానాఇబ్బందులు పడుతున్నారని ఇంకో ప్రక్కపన్నులు కట్టలేక చెత్త పన్ను కట్టలేక ప్రతి ఒక్కరూ చాలా ఇబ్బందులు పడుతున్నారని వీటి గురించి పట్టించుకునే నాధుడే లేడని విల్లూరి పైడారావు ఆవేదన వ్యక్తపరిచారు. కొంతమంది ప్రజాప్రతినిధులు ఏ పని జరిగినా తమ తమ వాటాలు తీసుకుంటున్నారని ఇది జగమెరిగిన సత్యమేనని పైడారావు అన్నారు

మున్సిపల్ పరిధిలో ప్లాన్ పెట్టుకుందామని అధికారుల దగ్గరకు వెళితే ఊరకనే పనులు జరగవని అంటున్నారని పైడారావు అన్నారు.

అనకాపల్లిలో నిజాయితీ అధికారులు అందరూ కూడా కక్కలేక మింగలేక ఏం చేయాలో తెలియని పరిస్థితుల్లోనూ ఉద్యోగాలు చేస్తున్నారని వారి బాధలు ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితిలో ఉద్యోగాలు చేస్తున్నారని కొంతమంది అయిత సెలవుపై కూడా వెళ్ళిపోతున్నారని పైడారావు ఆవేదన వ్యక్తపరిచారు. ప్రజా అవసరాలు గుర్తించకపోతే ప్రజలు తిరగబడే రోజులు వస్తాయని పైడారావు అన్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ అధికారులు ప్రజలకు సౌకర్యాలు కల్పించడం పై దృష్టి సారించాలని పైడా రావు డిమాండ్ చేశారు

# దీపావళి వేడుకల సందర్భంగా చిన్న వివాదం.. నిండు ప్రాణం బలి

**ముంబాయ్:** దీపావళి వేడుకల సందర్భంగా ఒక వ్యక్తి తన ప్రాణాల్ని కోల్పోయిన వైనం షాకింగ్ గా మారింది.దీపావళి పర్వదినాన.. ఆనందోత్సాహాల మధ్య కాల్చే టపాసులకు సంబంధించి చోటు చేసుకున్న చిన్న వివాదం.. నిండు ప్రాణాల్ని పోయేలా చేసింది. ఈ దారుణానికి పాల్పడిన ముగ్గురు మైనర్లు కావటం గమనార్హం. ఇంతకూ ఈ దారుణ ఉదంతం ముంబయిలో చోటు చేసుకుంది. అసలేం జరిగిందంటే..ముంబయిలోని శివాజీ నగర్ లో 12 ఏళ్ల బాలుడు గ్లాసు బాటిల్ లో టపాసులు కాలుస్తున్నాడు. గాజు బాటిల్ లో టపాసులు ఉంచి కాల్చటం ద్వారా.. గాజు సీసా పగిలి.. గాజు పెంకులు ఎవరికైనా గుచ్చుకునే ప్రమాదం జరుగుతుందన్న ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా.. ఆ కుర్రాడ్ని టపాసులు కాల్చకుండా అడ్డుకున్నాడు 21 ఏళ్ల సునీల్ శంకర్ నాయుడు. దీంతో ఈ ఇద్దరి మధ్య వాదన సాగింది.దీన్ని గమనించిన కుర్రాడి అన్న (వీడికి పదిహేనేళ్లు ఉంటాయి).. అతని స్నేహితుడు (వాడికి పద్నాలుగేళ్లు ఉంటాయి) వచ్చి 21 ఏళ్ల యువకుడిపై దాడి చేశారు. తన వద్ద ఉన్న కత్తితో సునీల్ శంకర్ ను పొడిచాడు. ఈ ఉదంతాన్ని గుర్తించిన స్థానికులు గాయాల బారిన పడిన సునీల్ ను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాల బారిన పడిన ఆ వ్యక్తి.. చికిత్స పొందుతూనే మరణించాడు.ఈ ఉన్మాద ఘటన గురించి సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. సునీల్ శంకర్ మరణానికి కారణమైన బాలుడి అన్న.. అతడి స్నేహితుడ్ని అరెస్టు చేయగా.. బాలుడు పరారీ అయ్యాడు. అతని కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.దీపావళి పర్వదినాన చోటు చేసుకున్న ఈ ఉదంతం షాకింగ్ గా మారింది. మంచి చెప్పటాన్ని జీర్ణించుకోకుండా ఉండటమే కాదు.. ప్రాణాలు తీసేందుకు సైతం వెనుకాడకపోవటమా? అన్న మాట పలువురి నోట వినిపిస్తోంది.

# సంపూర్ణ కార్తీక మహాపురాణం

## (నిత్య పారాయణ గ్రంథము)

మొదటి రోజు పారాయణము

శ్రీ విఘ్నేశ్వర ప్రార్థన శ్లో॥ వాగీశాద్యా స్సుమనస స్సర్వార్థానా ముపక్రమే ।

యంనత్వా కృతకృత్యాస్స్యుస్తంనమామి గజాననమ్ ॥

శౌనకాదులకు సూతుడు కార్తీక పురాణమును చెప్పుట:

పూర్వం నైమిశారణ్యమునకు సూతమహర్షి రాగా అయనను శౌనకాది మునులు సత్కరించి, సంతుష్టుని చేసి, కైవల్యదాయకము అయిన కార్తీకమాస మహాత్మ్యమును వినిపించి మమ్ములను ధన్యులను చేయుమని కోరారు. వారి కోరికను మన్నించిన వ్యాసశిష్యుడైన సూతర్షి - "శౌనకాదులారా! మా గురువుగా రైన భగవాన్ వేదవ్యాస మహర్షులవారు ఈ కార్తీక మహాత్మ్యాన్ని - అష్టాదశ పురాణములలోని స్కాంద, పద్మ పురాణములు రెండింటా కూడా వక్కాణించి వున్నారు. ఋషి రాజైన శ్రీ వశిష్ఠుల వారిచే, రాజర్షియైన

జనకునకు స్కాంద పురాణములోనూ, హేలావిలాస బాలామణియైన సత్యభామకు, లీలామానుష విగ్రహుడైన శ్రీకృష్ణపరమాత్మచే పద్మ పురాణములోనూ ఈ కార్తీక మహాత్మ్యము సవిస్తరముగా చెప్పబడినది. మన అదృష్టము వలన నేటి నుంచే కార్తీక మాసము ప్రారంభము. కావున - ప్రతి రోజూ నిత్య పారాయణగా - ఈ మాసమంతా కార్తీక పురాణ శ్రవణమును చేసికొందాము. ముందుగా స్కాందపురాణములోని వశిష్ట ప్రోక్తమైన కార్తీక మహాత్మ్యాన్ని వినిపిస్తాను - వినండి' అంటూ చెప్పసాగాడు.

**జనకుడు వశిష్ఠుని కార్తీక వ్రత ధర్మములడుగుట:**

పూర్వమొకసారి సిద్ధాశ్రమములో జరుగుతున్నా యాగానికవసరమైన ద్రవ్యార్థియైన వశిష్ఠ మహర్షి జనకమహారాజు ఇంటికి వెళ్లాడు. జనకునిచే యుక్త మర్యాదలు అందుకుని తను వచ్చిన విషయాన్ని ప్రస్తావించాడు. అందుకు జనకుడు ఆనందముగా అంగీకరించి - 'హే బ్రహ్మర్షీ! మీ యగాని కెంత ద్రవ్యం కావాలన్నా నిరభ్యంతరంగా ఇస్తాను. కాని సర్వపాపహరమైన ధర్మసూక్ష్మాన్ని నాకు తెలియజేయండి. సంవత్సరములోని సర్వమాసముల కంటెను కార్తీకమాసం అత్యంత మహఇమాన

హిమాన్వితమైనదనీ, తద్వతాచరణము సమస్తధర్మాల కన్నా శ్రేష్ఠతరమైనదనీ చెబుతూ వుంటారు గదా! ఆ నెలకు అంతటి ప్రాముఖ్యమెలా కలిగింది? ఆ వ్రతము ఉత్కృష్ట ధర్మమే విధంగా అయింది' అని అడుగగా - మునిజన వశిష్టుడైన వశిష్ఠుడు, జ్ఞాన హాసమును చేసతూ, ఇలా ప్రవచించినాడు.

**వశిష్ఠ ప్రవచనము**

జనక మహారాజా! పూర్వజన్మలలో ఎంతో పుణ్యం చేసుకుంటేనేగాని, సత్వశుద్ధి కలుగదు. ఆ సత్వశుద్ధి కలిగిన నీ వంటి వారికి మాత్రమే ఇటువంటి పుణ్యప్రదమైనదీ, వినినంత మాత్రం చేతనే అన్ని పాపాలనూ అణచి వేసేదీ అయిన - కార్తీక మహాత్మ్యమును వినాలనే కోరిక కలుగుతుంది. విశ్వశ్రేయాన్ని దృష్టిలో వుంచుకుని నీవడిగిన సంగతులను చెబుతాను, విను. ఓ విదేహా! కార్తీకమాసములో సూర్యుడు తులా సంక్రమణముతో వుండగా - సహృదయతతో ఆచరించే స్నాన, దాన, జప, పూజాదులు విశేష ఫలితాలు ఇస్తాయని తెలుసుకో, ఈ కార్తీక వ్రతాన్ని తులాసంక్రమణాదిగా గాని, శుద్ధ పాడ్యమి నుంచి గాని ప్రారంభించాలి. ముందుగా -

**శ్లో॥ "సర్వపాప హరం పుణ్యం వ్రతం కార్తీక సంభవం**

**నిర్విఘ్నం కురుమే దేవ దామోదర నమోస్తుతే ॥**

ఓ దామోదరా! నా ఈ వ్రతమును నిర్విఘ్నముగా పూర్తి చేయుము అని నమస్కార పూర్వకముగా సంకల్పించుకొని, కార్తీక స్నానమాచరించాలి. కార్తీకమందలి సూర్యోదయ వేళ కావేరీ నదిలో స్నానం చేసిన వారి పుణ్యం చెప్పనలవి కాదు. సూర్యుడు తులారాశిని

ప్రవేశించగానే గంగానది ద్రవరూపం ధరించి సమస్త నదీజలాల యందునా చేరుతుంది. వాపీకూప తటాకాది సమస్త సజ్జలాశయాలలోనూ కూడా విష్ణువు వ్యాపించి వుంటాడు.



బ్రాహ్మణుడయిన వాడు కార్తీక మాసములో నదికి వెళ్ళి హరి ధ్యానయుతుడై, కాళ్లూ-చేతులూ కడుగకొని, ఆచమించి, శుద్ధాత్ముడై మంత్ర యుక్తముగా భైరవాజ్ఞను తీసుకుని మొలలోతు నీటిలో నిలబడి స్నానము చేయాలి.

పిదప దేవతలకు, ఋషులకు పితరులకు తర్పణాలను వదలాలి. అనంతరం అఘమర్షణ మంత్రజపంతో, బొటనవ్రేలి కొనతో నీటిని కెలికి, మూడు దో సెళ్ల నీళ్లను గట్టుమీకు జిమ్మి, తీరము చేయాలి. చేరగానే కట్టుబట్ట కొనలను పిండాలి. దీనినే యక్ష తర్పణమంటారు. అనంతరం ఒళ్లు తుడుచుకుని, పొడివి-మడివి-తెల్లనియైన వస్త్రాలను ధరించి హరిస్మరణ చేయాలి.

గోపీచందనంతో 12 ఊర్ధ్వపుండ్రాలను ధరించి, సంధ్యావందన గాయత్రీ జపాలను ఆచరించాలి. ఆ తరువాత - ఔపాసనము చేసి, బ్రహ్మయజ్ఞ మాచరించి, తన తోటలో నుంచి చక్కటి పుష్పాలను తెచ్చి శంఖ చక్రధారియైన విష్ణువును - సాలగ్రామ మందు నుంచి సభక్తిగా షోడశోపచారాలతోనూ పూజించాలి. అటు పిమ్మట కార్తీక పురాణ పఠనమును గాని, శ్రవణమును గాని ఆచరించినవాడై. స్వగృహాన్ని చేరి, దేవతార్చన, వైశ్వ దేవాదులను చేసి, భోజనమును చేసి, ఆచమించి పునః పురాణ కాలక్షేపమును చేయాలి.

సాయంకాలము కాగానే ఇతర వ్యాపారాలనన్నిటినీ విరమించుకుని - శివాలయములోగాని, విష్ణ్వాలయములోగాని యథాశక్తి దీపాలను పెట్టి అక్కడి స్వామిని ఆరాధించి, భక్ష్యభోజ్యాదులు నివేదించి శుద్ధ వాక్కులతో హరిని స్తుతించి నమస్కరించుకోవాలి.

ఈ కార్తీక మాసము పొడుగునా ఈ విధంగా వ్రతాన్ని చేసిన వారు పునరావృత్తి రహితమైన వైకుంఠాన్ని పొందుతున్నారు. ప్రస్తుత పూర్వ జన్మార్జితాలైన పాపాలన్నీ కూడా కార్తీక వ్రతం వలన హరించుకుపోతాయి.

వర్ణాశ్రమ లింగవయోభేద రహితముగా ఈ వ్రతాన్ని ఎవరాచరించినా సరే వాళ్లు మోక్షార్హులు కావడం నిస్సంశయము. జనకరాజా! తనకు తానుగా ఈ వ్రతాన్ని ఆచరించలేక పోయినా - ఇతరులు చేస్తుండగా చూసి, అసూయారహితుడై ఆనందించే వానికి - ఆ రోజు చేసిన పాపాలన్నీ విష్ణుకృపాగ్నిలో ఆహుతి అయిపోతాయి.

**ద్వితీయాధ్యాయము**

**కార్తీక సోమవార వ్రతము**

**వశిష్ఠ ఉవాచ:** హే జనక మహారాజా! వినినంత మాత్రము చేతనే మనోవాక్కాయముల ద్వారా చేయబడిన సర్వపాపాలనూ హరింపచేసే కార్తీక మహాత్మ్యాన్ని శ్రద్ధగా విను సుమా! అందునా, ఈ నెలలో శివప్రీతిగా సోమవార వ్రతము ఆచరించేవాడు తప్పనిసరిగా కైలాసాన్ని చేరుకుంటాడు. కార్తీకమాసంలో వచ్చే ఏ సోమవారము నాడయినా సరే - స్నాన, జపాదులను ఆచరించిన వాడు వెయ్యి అశ్వమేథాల ఫలాన్ని పొందుతాడు. ఈ సోమవార వ్రతవిధి ఆరురకాలుగా ఉంది. 1.ఉపవాసము 2. ఏకభక్తము 3. నక్తము 4. అయాచితము 5.స్నానము 6.తిలదానము

**1.ఉపవాసము:** శక్తిగలవారు కార్తీక సోమవారం నాడు పగలంతా అభోజనము (ఉపవాసము)తో గడిపి, సాయంకాలమున శివాభిషేకం చేసి, నక్షత్ర దర్శనానంతరమున తులసితీర్థము మాత్రమే సేవించాలి.

**2. ఏకభక్తము:** సాధ్యం కాని వాళ్లు ఉదయం స్నాన దాన జపాలను యథావిధిగా చేసికొని - మధ్యాహ్నమున భోజనము చేసి,

రాత్రి భోజనానికి బదులు శైవ తీర్థమో తులసీ తీర్థమో మాత్రమే తీసుకోవాలి.

**3.నక్తము:** పగలంతా ఉపవసించి, రాత్రి నక్షత్ర దర్శనం తరువాత భోజనమునకు గాని, ఉపాహారమును గాని స్వీకరించాలి.

**4. అయాచితము:** భోజనానికై తాము ప్రయత్నించకుండా ఎవరైనా - వారికి వారుగా పిలిచి పెడితే మాత్రమే భోజనం చేయడం 'అయాచితము'

**5.స్నానము:** పై వాటికి వేటికీ శక్తి లేని వాళ్లు సమంత్రక స్నాన జపాదులు చేసినప్పటికన్నీ చాలును.

6. తిలదానము: మంత్ర జపవిధులు కూడా తెలియని వాళ్ళు కార్తీక సోమవారము నాడు నువ్వులను దానము చేసినా సరిపోతుంది.

పై 'ఆరు' పద్ధతులలో దేవిని ఆచరించినా కార్తీక సోమవార వ్రతము చేసినట్లే అవుతుంది. కానీ, తెలునుండి కూడా ఏ ఒక్కదానిని ఆచరించని వాళ్లు ఎనిమిది యుగాల పాటు కుంభీపాక రౌరవాది నరకాల్ని పొందుతారని ఆర్షవాక్యము. ఈ వ్రతాచరణము వలన అనాథలూ, స్త్రీలు కూడా విష్ణు సాయుజ్యమును పొందుతారు. కార్తీక మాసములో వచ్చే ప్రతి సోమవారము నాడూ కూడా పగలు ఉపవసించి,

రాత్రి నక్షత్ర దర్శనానంతరము మాత్రమే భోజనము చేస్తూ - ఆ రోజంతా భగవద్ధ్యానములో గడిపే వాళ్లు తప్పనిసరిగా శివసాయుజ్యాన్ని పొందుతారు. సోమవార వ్రతాన్ని చేసే వాళ్లు నమక చమక సహితంగా శివాభిషేకమును చేయుట ప్రధానమని తెలిసికోవాలి. ఈ సోమవార వ్రతఫలాన్ని వివరించే ఒక ఇతిహాసాన్ని చెబుతాను విను.

**నిష్ఠురి కథ**

పూర్వం ఒకానొక బ్రాహ్మణునికి 'నిష్ఠురి' అనే కూతురుండేది. పుష్టిగానూ, అందంగానూ, అత్యంత విలాసంగానూ వుండే ఈమెకు గుణాలు మాత్రం శిష్ఠమైనవి అబ్బలేదు. దుష్టగుణ భూయిష్టమై, గయ్యాళిగానూ, కాముకురాలుగానూ చరించే ఈ 'నిష్ఠురి'ని ఆమె గుణాల రీత్యా 'కర్కశ' అని కూడా పిలుస్తూ వుండేవారు. బాధ్యత ప్రకారం తండ్రి ఆ కర్కశను సౌరాష్ట్ర బ్రాహ్మణుడయిన మిత్రశర్మ అనేవానికిచ్చి, తన చేతులు దులిపేసుకున్నాడు. ఆ మిత్రశర్మ చదువుకున్నవాడు, సద్గుణవంతుడు, సదాచారపరుడూ, సరసుడూ మాత్రమేకాక సహృదయుడు కూడా కావడం వలన - కర్కశ ఆడినది పాటగా, పాడినది పాటగా కొనసాగజొచ్చింది. పైగా అమె ప్రతి రోజూ తన భర్తను తిడుతూ, కొడుతూ వుండేది. అయినప్పటికీ కూడా మనసుకు నచ్చినది కావడం వలన మోజు చంపుకోలేక, భార్యను పరత్యజించడం తన వంశానికి పరువు తక్కువనే ఆలోచన వలన - మిత్రశర్మ, కర్కశ పెట్టే కఠిన హింసలనన్నిటినీ భరిస్తూనే వుండేవాడు గాని, ఏనాడు ఆమెను శిక్షించలేదు. ఆమె ఎందరో పరపురుషులతో అక్రమ సంబంధమును పెట్టుకుని, భర్తను, అత్తమామలను మరింత నిర్లక్ష్యంగా చూసేది. అయినా భర్త సహించాడు. ఒకానొకనాడు ఆమె యొక్క విటులలో ఒకడు ఆమెను పొందుతూ 'నీ మొగుడు బ్రతికి వుండటం వల్లనే మనం తరచూ కలుసుకోలేకపోతున్నాం ' అని రెచ్చగొట్టడంతో - కర్కశ ఆ రాత్రికి రాత్రే నిద్రాముద్రితుడై వున్న భర్త శిరస్సును ఒక పెద్ద బండరాతితో మోది చంపివేసి, ఆ శవాన్ని తానే మోసుకుని పోయి ఒక పాడుబడిన నూతిలోనికి విసిరి వేసింది. ఇదంతా గమనించినప్పటికీ కూడా ఆమె విటుల బలం ఎక్కువ కావడం చేత, అత్తమామలు ఆమెనేమీ అనలేక, తామే ఇల్లు వదిలి పారిపోయారు.

అంతటితో మరింత స్వతంత్రించిన కర్కశ కన్నుమిన్నుగానని కామావేశంతో అనేక మంది పురుషులతో సంపర్కము పెట్టుకొని - ఎందరో సంసార స్త్రీలను కూడా తన మాటలతో భ్రమింప జేసి తన విటులకు తార్చి, తద్వారా సొమ్ము చేసుకునేది. కాలం గడిచింది. దాని బలం తగ్గింది. యవ్వనం తొలగింది. శరీరంలోని రక్తం పలచబడటంతో 'కర్కశ' జబ్బు పడింది. అసంఖ్యాక పురుషోత్తములతో సాగించిన శృంగార క్రీడల పుణ్యమా అని, అనూహ్యమైన వ్యాధులు సోకాయి. పూలగుత్తిలాంటి మేను పుళు పడిపోయినది. జిగిబిగీ తగ్గిన కర్కశ వద్దకు విటుల రాకపోకలు తగ్గిపోయాయి. ఆమె సంపాదన పడిపోయింది. అందరికందరూ ఆమెను అసహ్యించుకోసాగారు. తుదకు అక్రమపతులకే గాని సుతులకు నోచుకోని ఆ నిష్ఠుర, తినడానికి తిండి, ఉండేందుకింత ఇల్లూ, వంటినిండా కప్పుకునేందుకు వస్త్రము కూడా కరువైనదై, సుఖవ్రణాలతో నడివీధినపడి మరణించింది. కర్కశ శవాన్ని కాటికి మోసుకుపోయే దిక్కుకూడా లేకపోయింది. యమదూతలు ఆ జీవిని పాశబద్ధను చేసి, నరకానికి తీసుకు వెళ్లారు. యముడామెకు దుర్భరమైన శిక్షలను విధించాడు.

**భర్తృద్రోహికి భయంకర నరకం:**

భర్తను విస్మరించి పరపురుషులను ఆలింగనము చేసుకున్న పాపానికి - ఆమె చేత మండుతున్న ఇనుపస్తంభాన్ని కౌగిలింపచేశాడు. భర్త తలను బలు కొట్టినందుకు - ముండ్ల గదలతో ఆమె తల చిటేటటు మోదించాడు. భర్తను దూషించినందుకు కొట్టినందుకు, తన్నినందుకు, దాని పాదాలను పట్టుకుని, కఠినశిలలపై వేసి బాదించాడు. సీసమును గాని చెవులలో పోయించాడు. కుంభీపాక నరకానికి పంపాడు. ఆమె పాపాలకు గాను ఆమె ముందరి పది తరాలవారూ, తదుపరి పది తరాలవారూ - ఆమెతో కలిసి మొత్తం 21 తరాల వాళ్లూ కుంభీపాకములో కుమిలిపోసాగారు. నరకానుభవము తర్వాత ఆమె పది హేనుసార్లు భూమిపై కుక్కగా జన్మించినది. పది హేనవ పర్యాయమున కళింగ దేశములో కుక్కగా పుట్టి, ఒకానొక బ్రాహ్మణ గృహములో వుంటూ వుండేది.

**సోమవార వ్రతఫలముచే కుక్క కైలాసమందుట:**

ఇలా వుండగా, ఒక కార్తీక సోమవారము నాడా బ్రాహ్మణుడు పగలు ఉపవాసముండి, శివాభిషేకాదులను నిర్వర్తించి, నక్షత్ర దర్శనానంతరము, నక్త స్వీకారానికి సిద్ధపడి, ఇంటి బయలులో బలిని విడిచి పెట్టాడు. ఆనాడంతా ఆహారము దొరకక పస్తుపడి వున్న కుక్క ప్రదోష దినాన ఆ బలి అన్నాన్ని భుజించినది. బలి భోజనము వలన దానికి పూర్వస్మతి కలిగి - "ఓ విప్రుడా! రక్షింపు'మని కుయ్యి పెట్టినది. దాని అరుపులు విని వచ్చిన విప్రుడు - కుక్క మాటలాడటాన్ని గమనించి విస్తుపోతూనే - "ఏమి తప్పు చేశావు? నిన్ను నేనెలా రక్షించగలను?" అని అడిగాడు.

అందుకా కుక్క 'ఓ బ్రాహ్మణుడా! పూర్వజన్మలో నేనొక విప్ర వనితను. కామముతో కండ్లు మూసుకు పోయి, జారత్వానికి ఒడిగట్టి, భర్తృహత్యకూ, వర్ణసంకరానికి కారకురాలినైన పతితను. ఆయా పాపాలకు అనుగుణంగా అనేక కాలం నరకంలో చిత్రహింసలనుభవించి ఈ భూమి పై ఇప్పటికి 14 సార్లు కుక్కగా పుట్టాను. ఇది 15వ సారి. అటువంటిది - ఇప్పుడు నాకు హఠాత్తుగా ఈ పురాజన్మలెందుకకు గుర్తుకు వచ్చాయో అర్థము కావడం లేదు. దయచేసి విశదపరుచుమని కోరినది.

బ్రాహ్మణుడు సర్వాన్నీ జ్ఞాన దృష్టి చేత తెలుసుకుని 'శునకమా! ఈ కార్తీక సోమవారమునాడు ప్రదోషవేళ వరకు పస్తుపడి వుండి - నాచే విడువబడిన బలిభక్షణమును చేయుట వలననే నీకీ పూర్వజన్మ జ్ఞానము కలిగిన 'దని చెప్పాడు. ఆపై నా జాగిలము 'కరుణామయుడైన ఓ బ్రాహ్మణుడా! నాకు మోక్షమెలా సిద్ధించునో ఆనతీయుమని కోరిన మీదట, దయాళువైన ఆ భూసురుడు తాను చేసిన అనేకానేక కార్తీక సోమవార వ్రతాలలో - ఒక సోమవారం నాటి వ్రతఫలాన్ని ఆ కుక్కకి ధారపోయగా, ఆ క్షణమే ఆ కుక్క తన శునక దేహాన్ని పరిత్యజించి - దివ్య స్త్రీ శరీరిణియై - ప్రకాశమానహార వస్త్ర విభూషితయై, పితృదేవతా సమన్వితయై కైలాసమునకు చేరినది కాబట్టి ఓ జనక మహారాజా! నిస్సంశయ నిశ్రేయసదాయియైన ఈ కార్తీక సోమవార వ్రతాన్ని నీవు తప్పనిసరిగా ఆచరించు' అంటూ వశిష్ఠుడు చెప్పడం ఆపాడు.

**ద్వితీయోధ్యాయ స్సమాప్తః**

**మొదటి రోజు పారాయణము సమాప్తము**

**సంపూర్ణ కార్తీక మహాపురాణము**

# ఈ ఆకులు తింటే.. భుజం నొప్పి చిటికెలో మాయం అవుతుంది..!



ఈ రోజుల్లో భుజం నొప్పి, నడుము నొప్పితో బాధపడేవారి సంఖ్య బాగా పెరిగిపోతుంది. శారీరక శ్రమ లేకపోవడం, లైఫ్‌స్టైల్ మార్పులు, ఎక్కువ సేపు ఒకే భంగిమలో కూర్చోవడం, ఎక్కువగా కూర్చునే పనుల వల్ల ఈ సమస్యలు ఎక్కువవుతున్నాయి. భుజం నొప్పి, నడుము నొప్పితో బాధపడేవారు.. ఏ పనీ చేయలేరు, కొంచెం సేపు కూర్చున్నా ఇబ్బందిగా ఉంటుంది, ఒక్కోసారి చేతులు కూడా పైకి ఎత్తలేరు, చిన్న బరువును కూడా మోయలేరు. చాలా మంది వెన్నునొప్పిని తగ్గించడానికి రకరకాల బామ్స్, ఆయిల్స్, మెడిసిన్స్ వాడుతూ ఉంటారు. వీటి వల్ల టెంపరరీ రిలీఫ్ ఉంటుంది కానీ, శాశ్వతంగా ఉపశమన లభించదు. అందరి గార్డెన్లలో ఈజీగా దొరికే.. కరివేపాకుతో భుజం, నడుము నొప్పికి ఔషదంలా పనిచేస్తుందని మీకు తెలుసా. కరివేపాకులోని ఔషద గుణాలు భుజం, నడుము నొప్పి తగ్గించడానికి సహాయపడతాయని చెబుతున్నారు.

కూర, చారు, పప్పు తాలింపులో కరివేపాకు తెచ్చే ఘుమాయింపు అంతా ఇంతా కాదు. కరివేపాకు మన వంటల టేస్ట్, వాసనను రెట్టింపు చేస్తుంది. దీన్ని నేరుగా, పొడి, కషాయం, పచ్చడి రూపంలో తీసుకోవచ్చు. కరివేపాకులో ఎ, బి, సి విటమిన్లు ఉంటాయి. దీనిలో ల్యూటిన్, ఫోలిక్‌యాసిడ్, ఇనుమూ, క్యాల్షియం, నియాసిన్, బీటాకెరొటిన్ వంటి పోషకాలెన్నో ఉంచాయి. ఇందులో పీచుపదార్థం అధికంగా ఉన్నందున మలబద్ధక సమస్యను నివారిస్తుంది. క్యాల్షియం ఎముకల్ని దృఢంగా చేస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లూ ఎక్కువే. దీనిలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు అనేక వ్యాధులు, ఇన్‌ఫెక్షన్‌ల నుంచి కాపాడతాయి. కరివేపాకు కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కరివేపాకులోని పోషకాలు ఆరోగ్యానికి మంచి చేస్తాయని అన్నారు. కరివేపాకులో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలో ఇన్ఫ్లమేషన్‌ను, ఇన్ఫెక్షన్లను నుంచి రక్షిస్తాయి. ఇవి భుజం నొప్పి, నడుము నొప్పితో బాధపడేవారికి మేలు చేస్తాయని చెప్పారు.

ఎక్కువగా డ్రైవింగ్ చేసేవారు, డెస్క్ జాబ్‌లు చేసేవారు వారి డైట్‌లో కచ్చితంగా కరివేపాకును చేర్చుకోవాలని డాక్టర్ ఈలా సూచించారు. ఈ పనులు చేసే వారికి భుజం, వెన్నునొప్పి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని అన్నారు. సర్వైకల్ స్పాండిలోసిస్ బాధపడేవారు.. కరివేపాకు తీసుకుంటే ఈ సమస్య దూరం అవుతుందని చెప్పారు.

మెదడుకు మంచిది..

కరివేపాకులో బ్రెయిన్‌కు మేలు చేసే యాంటీఆక్సిడెంట్లు గ్లూటాతియోన్ పెరాక్సిడేస్, సూపర్ ఆక్సైడ్ డిస్మ్యుటేస్, గ్లూటాతియోన్ రిడక్టేజ్ ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి మెదడులోని ఆక్సిడేషన్ వల్ల జరిగే నష్టం, అల్జీమర్స్ వంటి న్యూరోడెజెనరేటివ్ పరిస్థితుల రక్షిస్తాయి. కరివేపాకు రోజు తీసుకుంటే.. జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది.

**ఎలా తీసుకోవాలి..** ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో, బ్రేక్‌ఫాస్ట్ తర్వాత కరివేపాకు వాటర్ తీసుకుంటే ఆరోగ్యానికి మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. కరివేపాకులో ఉండే పోషకాలు, విటమిన్లను ప్రయోజనాలను శరీరం పూర్తిగా పొందుతుంది.

**ఎలా తయారు చేసుకోవాలి..?** 15-20 కరివేపాకులను తీసుకుని రెండు గ్లాసుల నీళ్లలో వేసి మరిగించాలి. ఆ నీరు సగం అయ్యే వరకు మరిగించాలి. ఇప్పుడు దీన్ని వడపోసి చల్లార్చి రోజుకు రెండుసార్లు తాగాలి.

# బాదంపప్పు నిజంగా ఆరోగ్యానికి మంచివేనా..



పోషకాహార నిపుణుల నుంచి డాక్టర్స్ వరకూ బాదంపప్పు తినమని చెబుతారు. ఎందుకంటే ఇందులో పోషకాలు ఎక్కువ. కానీ, ఇవి నిజంగా గట్‌హెల్త్‌కి మంచివేనా.. ఓ అధ్యయనం ప్రకారం.. ప్రతిరోజూ కొన్ని బాదంపప్పులు తినడం వల్ల బ్యుటిరిక్ యాసిడ్ పెరుగుతుంది. ఇవి గట్ ఆరోగ్యానికి బెనిఫిట్స్ ఇచ్చే షార్ట్ చైన్ ఫ్యాటీ యాసిడ్.

బాదం ప్రభావం ఎలా ఉంటుందని పరిశోధించింది. అధ్యయనం, అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్‌లో ప్రచురించింది. ఆల్మండ్ బోర్డ్ ఆఫ్ కాలిఫోర్నియా నిధులు సమకూరుస్తుంది. గట్ మైక్రోబయోమ్ గట్‌లో నివసిస్తున్న వేలాది సూక్ష్మజీవులను కలిగి ఉంటుంది. ఇవి పోషకాలను జీర్ణం చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయి. మన జీర్ణక్రియ, ఇమ్యూనిటీతో సహా మన ఆరోగ్యంపై మంచి, చెడు ఎఫెక్ట్స్‌ని చూపిస్తాయి. గట్ మైక్రోబయోమ్‌లు మన ఆరోగ్యంపై ఎలా ప్రభావం చూపుతాయనే విధానాలు ఇప్పటికీ పరిశోధించబడుతున్నాయి. అయితే, కొన్ని ఆహారాలు తింటే మన గట్‌లోని బ్యాక్టీరియా రకాలు, అవి మన గట్‌లో ఏం చేస్తాయో సానుకూలంగా ప్రభావం చేస్తుందని ఆధారాలు సూచిస్తున్నాయి.

**నాలుగు వారాల పాటు..**

కింగ్స్ కాలేజ్ లండన్‌లోని పరిశోధకులు 87 మంది హెల్దీగా ఉన్నవారిని తీసుకున్నారు. వారు ఇప్పటికే సూచించిన డైటర్ ఫైబర్ కంటే తక్కువ తింటున్నారు. హెల్దీ స్నాక్స్ అంటే చాక్లెట్స్ లాంటివి తిన్నారు. పాల్గొనేవారిని మూడు గ్రూపులుగా విభజించారు. ఓ గ్రూపు రోజుకు 56 గ్రాముల బాదం పప్పు, మరొకరు రోజుకి 56 గ్రాముల గ్రౌండ్ బాదంపప్పులని స్నాక్స్‌గా మార్చారు. నియంత్రణ సమూహం శక్తితో సరిపోలిన మఫిన్స్‌ను కంట్రోల్‌గా తిన్నారు. ఇలా నాలుగు వారాల పాటు కొనసాగింది.

**బాదం తినేవారికి..**

మఫిన్ తినేవారితో పోలిస్తే బాదం తినేవారిలో బ్యుటిరిక్ యాసిడ్ ఎక్కువగా ఉందని పరిశోధకులు కనుగొన్నారు. బ్యూటిరేట్ అనేది చిన్న చైన్ ఫ్యాట్ యాసిడ్, ఇది పెద్ద ప్రేగు లైనింగ్ కణాలకు మెయిన్ ఫుడ్. ఈ కణాలు బాగా పనిచేసినప్పుడు, గట్ సూక్ష్మజీవులు వృద్ధి చెందడానికి, గట్ గోడ బలంగా ఉండేందుకు, లీకేజ్, ఎర్రబడకుండా ఉండేందుకు, పోషకాలను గ్రహించేందుకు పనిచేసేలా చేస్తుంది.

**మలబద్ధకం దూరం..**

గట్ ట్రాన్సిట్ టైమ్‌లో ముఖ్యమైన తేడా ఏది లేదు. ఆహారం గట్ ద్వారా కదిలేందుకు పట్టే సమయం, మొత్తం బాదం తినేవారు ఇతర గ్రూప్స్‌తో పోలిస్తే వారానికి అదనంగా 1.5 ప్రేగు కదలికలను కలిగి ఉంటారు. బాదంపప్పు తింటే మలబద్ధకం ఉన్నవారికి ప్రయోజనం ఉంటుందని ఈ పరిశోధనలు సూచిస్తున్నాయి.

నియంత్రణ సమూహంతో పోల్చితే మోనోశాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్, ఫైబర్, పొటాషియం, ఇతర ముఖ్య పోషకాలు ఎక్కువగా తీసుకోవడం, మొత్తం, గ్రౌండ్ బాదం తింటే మంచిదని పరీక్షల్లో తేలింది.

అయితే, వీటిని తినే ముందు నానబెట్టి తినడం మంచిదని గుర్తుపెట్టుకోండి.

# ఆయుర్వేదంలో స్మార్ట్ డైట్ చిట్కాలు: గుండె ఆరోగ్యంగా ఉంటే శరీరం మొత్తం ఆరోగ్యంగా ఉంటుంది



ఆరోగ్య సంరక్షణకు ఆయుర్వేదం చాలా ముఖ్యమైనది. అయితే ఇది ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో తెలుసుకోవడం ముఖ్యం. శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాలలో గుండె ఒకటి, అది లేకుండా శరీరం మనుగడ సాగించదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, ప్రపంచంలోని మరణాలకు హృదయ సంబంధ వ్యాధులు ప్రధాన కారణం. ఈ మరణాలలో గుండెపోటులు కూడా సవాలుగా మారతాయి. దాదాపు 85% మంది గుండెపోటుతో మరణిస్తున్నారు.

గత రెండు దశాబ్దాలుగా, గుండెపోటులు తీవ్రమైన గణాంకాలను తీసుకున్నాయి మరియు గుండె జబ్బులు ప్రపంచవ్యాప్తంగా మరణాలకు ప్రధాన కారణం. నిపుణులు కూడా వ్యాఖ్యానించారు. దాదాపు 70% హృదయ సంబంధ మరణాలు 70 ఏళ్లలోపు సంభవిస్తాయి కాబట్టి, హృదయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఈ వ్యాసం ఆరోగ్య సంరక్షణ పరంగా ఆయుర్వేదం మంచి పాత్ర పోషిస్తుంది.

పసుపు గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతిరోజూ పసుపును తప్పకుండా తినండి. హృదయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి మరియు ఎలాంటి రుగ్మతలు రాకుండా ఉండేందుకు, ధమనులలో విషపదార్థాలు పేరుకుపోకుండా ఉండేందుకు పసుపు వంటి యాంటీ ఆక్సిడెంట్లను రోజూ తీసుకోవడం చాలా అవసరమని ఆయుర్వేదం చెబుతోంది. ఇది గుండె ఆరోగ్యం నుండి మాత్రమే కాకుండా కొన్ని ఇతర ఆరోగ్య-సవాలు సమస్యల నుండి కూడా మనలను రక్షిస్తుంది. అందువల్ల, పసుపు వినియోగం గరిష్టంగా ఉండేలా జాగ్రత్త తీసుకోవాలి.

పసుపులో కర్కుమిన్ పసుపులోని కర్కుమిన్ ఈ ఎండోథెలియల్ ఫంక్షన్‌లను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది శక్తివంతమైన శోథ నిరోధక ప్రభావాలను కలిగి ఉంటుంది మరియు అనూహ్యంగా శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. ఇది క్రమం తప్పకుండా తీసుకుంటే ధమనుల యొక్క వశ్యత మరియు సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఆరోగ్యకరమైన గుండె కోసం ఆహారాన్ని తినడం మరియు దూరంగా ఉండటం గురించి మనం జాగ్రత్తగా ఉండాలి. దీని గురించి మీరు తెలుసుకోవలసినది గుండెపోటు వంటి ఆరోగ్య-సవాలు పరిస్థితులను నివారించడం.


మీ అహారం చాలా ముఖ్యం. మీ ఆహారం చాలా ముఖ్యం. మీ ఆహారంలో 60 శాతం కూరగాయలు, 30 శాతం ప్రోటీన్లు మరియు 10 శాతం కార్బోహైడ్రేట్లు ఉండాలి. ఇదే ఆరోగ్యానికి మంచిది. వీలైనంత వరకు ఆరోగ్య సమస్యలను దూరం చేసి ఆరోగ్యాన్ని పెంచుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలి. అందుకు పైన చెప్పిన విధంగా డైట్ ఫాలో అవ్వాలి. టొమాటో వంటి పుల్లని పదార్థాలకు దూరంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి.

పుల్లని పండ్లు అన్ని పుల్లని పండ్లు, నారింజలు, పైనాపిల్స్, నిమ్మకాయలు, ద్రాక్షపండ్లు, వెనిగర్, మొదలైనవి. పిండి మరియు రెడ్ మీట్ వంటి ఆహారాలు జీర్ణం కావడం కష్టం. అవి శరీరాన్ని జీర్ణం చేసి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. మీ హృదయం ముందుకు సాగడానికి మీరు ఆరోగ్యకరమైన వంటకాన్ని కనుగొనాలి. ఇలాంటి వాటిని పెద్దగా పట్టించుకోకుండా ఆరోగ్యంతో ముందుకు సాగాలి.

అల్లం రసం గుండెకు భరోసా ఇస్తుంది గోరువెచ్చని నీటిలో 1/2 స్పూన్ అల్లం రసం మరియు tsp వెల్లుల్లి రసం కలపండి మరియు రోజుకు రెండుసార్లు తినండి. ఇది కాకుండా మరియు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అనుసరించి, ప్రతిరోజూ 30-45 నిమిషాల నడకను కూడా వెళ్ళాలి. ఇది గుండె పనితీరును మెరుగుపరుస్తుంది మరియు కొలెస్ట్రాల్ మరియు బరువును తగ్గిస్తుంది. ఈ సాధారణ చిట్కాలను అనుసరించడం వలన మీరు ఖచ్చితంగా ఆరోగ్యకరమైన హృదయం మరియు జీవనశైలికి దారి తీస్తుంది.

గుండెపోటుకు కారణాలు గుండె ధమనులలో కొవ్వు మరియు కాల్సిఫైడ్ ఫలకం పేరుకుపోవడం వల్ల గుండెపోటు వస్తుంది. ఇది గుండెకు రక్త ప్రసరణను అడ్డుకుంటుంది. గుండె జబ్బులు ఎప్పుడూ రాత్రిపూట అభివృద్ధి చెందవు. అవి జీవనశైలిని బట్టి సంవత్సరాలుగా ఏర్పడతాయి. ఆహారం, వ్యాయామం మరియు మరిన్ని దీనికి ప్రధాన కారణాలు. అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్, ఊబకాయం, మధుమేహం, కుటుంబ చరిత్ర, ఆహారపు అలవాట్లు, ధూమపానం/మద్యపానం వంటి అనారోగ్యకరమైన జీవనశైలి గుండెపోటుకు కొన్ని ప్రమాద కారకాలు.

# చలికాలం వస్తోంది జాగ్రత్త, గొంతు సమస్యలు, ఎలర్జీకి సులభమైన చిట్కాలు ఇవే



సీజన్ మారిందంటే చాలు వివిద రకాల ఇన్‌ఫెక్షన్లు చుట్టుముడుతుంటాయి. ముఖ్యంగా చలికాలంలో కొన్ని సమస్యలు కామన్‌గా కన్పిస్తుంటాయి. మరి ఈ సమస్యల్నించి ఎలా గట్టెక్కడం..పరిష్కారం లేదా..

చలికాలంలో సహజంగా శరీరంలో వివిధ రకాల మార్పులు జరుగుతుంటాయి. ఉష్ణోగ్రతలో తేడా కారణంగా ఈ మార్పులు తలెత్తుతుంటాయి. ముఖ్యంగా దగ్గు, జలుబు సమస్యలకు తోడు గొంతు సంబంధిత ఎలర్జీలు వస్తుంటాయి. గొంతులో గరగర, ఎలర్జీలు సమస్యాత్మకంగా మారుతుంటాయి. ఎలర్జీతో బాధపడేవారు కొన్ని రకాల ఆహారపదార్ధాలు తీసుకోవడం వల్ల మంచి ఫలితముంటుంది. గొంతునొప్పి గానీ, ఎలర్జీ వంటి సమస్యలకు చెక్ పెట్టేందుకు కొన్ని చిట్కాలు పాటిస్తే మంచిదంటున్నారు.


ప్రతి వంటింట్లో తప్పకుండా ఉండే అల్లంతో గొంతు నొప్పికి చెక్ పెట్టవచ్చు. దీనికోసం అల్లంను ఏ రూపంలో నైనా తీసుకోవచ్చు. వంటల్లో వాడటం లేదా అల్లం టీ తాగడం చేయవచ్చు. సాయంత్రం వేళల్లో అల్లం టీ తాగడం వల్ల గొంతునొప్పి నుంచి విముక్తి పొంద వచ్చు. కొద్దిగా అల్లాన్ని టీ లేదా తేనెలో కలుపుకుని తీసుకుంటే మెరుగైన ఫలితముంటుంది. ఎందుకంటే తేనె అనేది చాలా రకాల ఎలర్జీల్ని నియంత్రిస్తుంది.

ఇక గ్రీన్ టీ కూడా ఎలర్జీని దూరం చేసేందుకు దోహదపడుతుంది. గ్రీన్ టీలోని యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటో న్యూట్రియంట్లు, యాంటీ ఎలర్జిటిక్ ఏజెంట్లు అధికంగా ఉన్నాయి. ఎలర్జీని నియంత్రించేందుకు సహకరిస్తుంది.

ఇక విటమిన్ సి నిండిన పండ్లను తినడం ద్వారా గొంతులో ఏర్పడే గరగరను తగ్గించుకోవచ్చు. పండ్లలో ఉండే యాంటీ హిస్టమిన్‌తో ఇది కంట్రోల్ అవుతుంది. అందుకే నారింజ, బొప్పాయి, నిమ్మ, కివి వంటి పండ్లు ఎక్కువగా తీసుకోవల్సి ఉంటుంది. లేదా యాంటీ హిస్టమిన్ ట్యాబ్లెట్లు కూడా అందుబాటులో ఉన్నాయి. యాపిల్ సైడర్ వెనిగర్‌లో కేవలం ఎలర్జీని తగ్గించే గుణాలే కాకుండా...ఆరోగ్య సమస్యల్నించి ఉపశమనం కల్గించే గుణాలుంటాయి. ఎలర్జీ వల్ల కలిగే దురదను యాపిల్ సైడర్ వెనిగర్ నియంత్రిస్తుంది.

ఇవి కాకుండా మరో సులభమైన పద్ధతి కూడా ఉంది. గోరువెచ్చని నీళ్లతో నోరు పుక్కిలించడం. గోరు వెచ్చనినీళ్లలో కొద్దిగా ఉప్పు కలిపి..గొంతులో వేసుకుని పుక్కిలిస్తే సత్వర ఉపశమనం లభిస్తుంది. ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా లభించే డ్రై ఫ్రూట్స్ చేపలు, గుడ్లు, ఆకుకూరలతో కూడా ఈ సమస్య తగ్గుతుంది.

# వెల్లుల్లి మోతాదు మించితే కలిగే దుష్పరిణామాలివే



భారతీయుల వంటల్లో వెల్లుల్లి తప్పనిసరిగా ఉంటుంది. వంటల రుచి పెరిగేందుకు వినియోగిస్తుంటారు. అదే సమయంలో ఆరోగ్యానికి వెల్లుల్లి కల్గించే లాభాలు అనేకం. కానీ వెల్లుల్లితో దుష్పరిణామాలు కూడా ఉన్నాయి..

ఆయుర్వేదం ప్రకారం వెల్లుల్లి అద్భుతమైన ఔషధమే కాకుండా..వంటల రుచిని కూడా పెంచుతుంది. ఇందులో న్యూట్రియంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యమంగా విటమిన్ బి1, కాల్షియం, కాపర్, పొటాషియం, ఫాస్పరస్ , ఐరన్ ఉన్నాయి. అని న్యూట్రియంట్లు ఉన్నా..అతిగా తింటే మాత్రం వెల్లుల్లి మంచిది కాదంటున్నారు వైద్య నిపుణులు. ఆ వివరాలు తెలుసుకుందాం.

**వెల్లుల్లి ఎందుకు ఎక్కువగా తీసుకోకూడదు**

వెల్లుల్లిలో ఆయుర్వేదపరంగా అత్యద్భుత ఔషధం. అధికంగా సేవిస్తే దుష్పరిణామాలు ఎదుర్కోవల్సివస్తుంది. అందుకే వెల్లుల్లిని మితంగా వాడాలి. వెల్లుల్లి గుణం రీత్యా వేడి చేస్తుంది. అందుకే జలుబు సంబంధిత వ్యాధుల నివారణకు వెల్లుల్లి రెమ్మల్ని తినమంటారు. అయితే వెల్లుల్ని తింటే నోటి నుంచి ఓ విధమైన దుర్గంధం వ్యాపిస్తుంది. అందుకే పరిమితమోతాదులో తీసుకోవాలి.

లో బీపీ ఉన్నవాళ్లు వెల్లుల్లి వాడకూడదు. ఎందుకంటే వెల్లుల్లితో లో బీపీ సమస్య తలెత్తతుంది. ఫలితంగా శరీరంలో బలహీనత, అలసట ఉంటుంది. అందుకే కాస్త అప్రమత్తంగా ఉండాలి. నిర్ణీత మోతాదు కంటే ఎక్కువ తీసుకుంటే గుండె మంట ఉంటుంది. వెల్లుల్లిలో ఎసిడిక్ కాంపౌండ్ ఉంటుంది. అందుకే అధికంగా తీసుకోవడం మంచిది కాదు. ఛాతీలో మంట సమస్య రావచ్చు. ఒక్కొక్కసారి భరించలేని సమస్యగా పరిణమించవచ్చు. అందుకే అప్రమత్తత చాలా అవసరం.

# ఉల్లిపాయలు అతిగా తింటున్నారా? అయితే ఈ సమస్యలు తప్పవు



ఉల్లిపాయలోని ప్రొటీన్లు శరీరంలోని రోగనిరోధక వ్యవస్థను బలహీనపరుస్తాయని హెచ్చరిస్తున్నారు. ఆఫ్రికన్ హెల్త్ సైన్సెస్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం, ఉల్లిపాయలు, వెల్లుల్లి, అస్పరాగస్, లీక్స్ లిలియాసి కుటుంబానికి చెందినవి. ఇవి అలెర్జీ క్రాస్-రియాక్టివిటీకి కారణమవుతాయి.

ఉల్లిచేసే మేలు తల్లికూడా చేయదంటారు. అయితే అతి సర్వత్రా వర్జయేత్ అన్నట్లు ఏదీ అతిగా తీసుకోకూడదు. ఉల్లిపాయల విషయంలోనూ ఇది వర్తిస్తుంది. వీటిని అతిగా తినడం వల్ల పలు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. ముఖ్యంగా చాలా మందికి ఉల్లిపాయలతో అలెర్జీలు, చర్మం, తదితర ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని హెచ్చరిస్తున్నారు. ఉల్లిపాయలోని ప్రొటీన్లు శరీరంలోని రోగనిరోధక వ్యవస్థను బలహీనపరుస్తాయని హెచ్చరిస్తున్నారు. ఆఫ్రికన్ హెల్త్ సైన్సెస్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం, ఉల్లిపాయలు, వెల్లుల్లి, అస్పరాగస్, లీక్స్ లిలియాసి కుటుంబానికి చెందినవి, ఇవి అలెర్జీ క్రాస్-రియాక్టివిటీకి కారణమవుతాయి. మరో మాటలో చెప్పాలంటే, అలెర్జీ సమస్యలున్నవారు ఉల్లిపాయలు తింటే సమస్య మరింత తీవ్రం కావచ్చు.

ఇక నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డయాబెటిస్ అండ్ డైజెస్టివ్ అండ్ కిడ్నీ డిసీజెస్ గుండెల్లో మంటను గ్యాస్ట్రోఎసోఫాగియల్ రిఫ్లక్స్ వ్యాధి లక్షణంగా నిర్వచించింది. న్యూట్రిషన్ అండ్ క్యాన్సర్ జర్నల్‌లో ప్రచురించబడిన 2000 అధ్యయనం ఉల్లిపాయలతో సహా కొన్ని ఆహారాలు గుండెల్లో మంట లక్షణాలను ప్రేరేపించగలవని కనుగొంది. ఉల్లిపాయను కోసేటప్పుడు మీకు ఎప్పుడైనా కళ్లలో నొప్పి అనిపించిందా? ఎందుకంటే ఉల్లిపాయను కత్తిరించడం వలన సల్ఫర్ మెటాబోలైట్ ఒక రూపం లాక్రిమేటరీ ఫ్యాక్టర్ విడుదల అవుతుంది. ఇది మీ కళ్ళకు చేరినప్పుడు, అది చికాకు, ఉల్లిపాయల కన్నీటి-ప్రేరేపిత ప్రభావాన్ని కలిగిస్తుంది. అనేది ఒక సాధారణ జీర్ణశయాంతర సమస్య, ఇది తీవ్రమైన బాధాకరమైన పొత్తికడుపు లక్షణాలను కలిగిస్తుంది. ఆహారాలు ఖచ్చితంగా IBSకి కారణం కానప్పటికీ, ఆహారంలోని ఆహారాలు దాని లక్షణాలను ప్రేరేపిస్తాయి. ఇక ఉల్లిపాయ అత్యంత సాధారణ, తక్షణ దుష్ప్రభావాలలో ఒకటి నోటి దుర్వాసన. ఉల్లిపాయలు తీసుకోవడం వల్ల నోరు తాత్కాలిక దుర్వాసన వస్తుంది, దీనిని వైద్యపరంగా హాలిటోసిస్ అంటారు.

# ఆగిపోయిన వాట్సాప్... పిచ్చెక్కిపోయిన జనాలు

న్యూ ఢిల్లీ: చేతిలో స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతీ ఒక్కరూ వాడే యాప్ 'వాట్సాప్'. ఇది లేనిదే ఇప్పుడు మనిషికి పూట గడవదు. అన్ని పనులు దీంట్లోనే. ఆఫీసులు.. ఇంటి పనులు.. డబ్బులు పంపించడాలు.. కుటుంబాలు స్నేహితులతో ముచ్చట్లు వీడియో కాల్స్.. ఫ్యామిలీ గ్రూపులు ఇలా ఒక పెద్ద సామ్రాజ్యాన్నే వాట్సాప్ మనతో సృష్టించుకుంది. అలాంటి వాట్సాప్ ఆగిపోయింది. దీంతో జనాలకు పిచ్చెక్కిపోతోంది. వాట్సాప్ లేని జీవితం ఎంత దుర్భరమో అంటూ గగ్గోలు పెడుతున్నారు.ట్సాప్ ఈ మధ్యాహ్నం నుంచి ఆగిపోయింది. టెక్నికల్ రీజన్సా లేక మరేదైనా కారణమో తెలియదు. సడెన్ గా ఆగిపోయింది. మెసేజ్ లు పంపలేకపోతున్నారు. కాల్స్ పోవడం లేదు. వాట్సాప్ స్టక్ అయిపోయింది. ఆగిపోవడం చూసి జనాలకు పిచ్చెక్కిపోయినట్టు అవుతోంది. ఆఫీసు పనులు వ్యక్తిగత పనులు వ్యవహారాలన్నీ నిలిచిపోయాయి. చాలా మంది యూజర్లకు వాట్సాప్ డౌన్ అయిందని ఇప్పుడే అర్థమైంది.. ఫేస్ బుక్ మాతృసంస్థ మెటా యాజమాన్యంలోని ఇన్స్టంట్ మెసేజింగ్ ప్లాట్ఫారమ్ మొబైల్ యాప్ గా 'వాట్సాప్' జనాలందరికీ తప్పనిసరి అయ్యింది. డెస్కాప్ లేదా వెబ్లో




కూడా ఇది ఇప్పుడు పని చేయడం లేదు. 19000 మంది వినియోగదారులు ప్లాట్ఫారమ్లో వాట్సాప్ డౌన్ అయిందని ఇప్పటికే సోషల్ మీడియాలో మెసేజ్ లతో హోరెత్తిస్తున్నారు. ఈ అంతరాయాలు మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమైనట్లు కనిపిస్తోంది. నివేదికల ప్రకారం ఈ సమస్య కేవలం భారతదేశానికి మాత్రమే పరిమితం కాకుండా ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులను ప్రభావితం చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా అందరికీ వాట్సాప్ ఆగిపోయిందని సమాచారం."ప్రస్తుతం కొంతమందికి సందేశాలు పంపడంలో సమస్య ఉందని మాకు తెలుసు. వీలైనంత త్వరగా అందరికీ వాట్సాప్ ను పునరుద్ధరించడానికి మేము కృషి చేస్తున్నాము" అని మెటా ప్రతినిధి జాతీయ మీడియాకి తెలిపారు. ఈ సమస్య ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ప్రధాన సమస్య అయ్యింది. భారతదేశంలోని వినియోగదారులు ఏ వాట్సాప్ ప్లాట్ఫారమ్లోనూ సందేశాలను పంపలేకపోతున్నారు.. స్వీకరించలేకపోతున్నారు. యాప్ వినియోగదారులు వారి పరిచయాలకు కూడా కాల్ చేయలేరు. కొంతమంది వినియోగదారులు ప్లాట్ఫారమ్ నుండి లాగ్ అవుట్ చేయబడుతున్నారు. "మీ కంప్యూటర్లో యాక్టివ్ ఇంటర్నెట్ కనెక్షన్ ఉందని నిర్ధారించుకోండి" అని సందేశం వస్తున్నా వాట్సాప్ పనిచేయకపోవడంతో అందరూ ఆగమాగం అవుతున్నారు.భారతదేశంలో వాట్సాప్ అంతరాయం ఢిల్లీ కోల్కతా లక్నో ముంబై హైదరాబాద్ బెంగళూరు మరియు చెన్నై వంటి నగరాల్లోని వినియోగదారులను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. భారత్తో పాటు ఆస్ట్రేలియా బ్రెజిల్ ఫ్రాన్స్ పాకిస్థాన్ యునైటెడ్ కింగ్డమ్ మరియు యునైటెడ్ స్టేట్స్ వంటి దేశాల్లో కూడా వాట్సాప్ ఆగిపోయింది. WhatsAppDown ఇప్పటికే ట్విట్టర్లో ట్రెండింగ్లో ఉంది. వినియోగదారులు తమ చిరాకులను వాట్సాప్ ఆగిపోయిందన్న మీమ్లను పంచుకోవడానికి మైక్రోబ్లాగింగ్ ప్లాట్ఫారమ్ లలో పోస్టులు చేస్తున్నారు. వాట్సాప్ ఆగిపోవడం ప్రస్తుతానికి ట్రెండింగ్ గా మారింది.


ఈస్ట్ కోస్ట్ రైల్వే

టెండరు నెం. ET-SRDCM-GZ-2022

పని పేరు: విశాఖపట్నం రైల్వే స్టేషన్ ఫ్లాట్ ఫారం నెం. 1 పైన గేమింగ్ జోన్ ఏర్పాటు చేయుట మరియు నిర్వర్తించుటను 03 (మూడు) సంవత్సరాల కాలం నిర్వహించుట.

ప్రకటిత విలువ: ₹ 11,88,012/-, బయానా: ₹ 23,800/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 2,360/-, పూర్తి చేయు కాలం: 3 సంవత్సరాలు.

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 09.11.2022న 1100 గంటలకు

ఈ టెండరునకు మాన్యువల్ ఆఫర్లు అనుమతించరు మరియు ఏదైన అట్టి మాన్యువల్ ఆఫర్ అందినచో తిరస్కరిస్తారు.

ఇ-టెండరు డాక్యుమెంట్లుతోపాటు పూర్తి సమాచారం మరియు సవరణ లభించు వెబ్సైట్ http://www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, వాల్తేరు

PR-631/N/22-23


# శ్రీ నూకాంబిక ఆలయ ఈవో బాధ్యతలు స్వీకరించిన చంద్రశేఖర్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్రప్రజల ఇలవేల్పు అయిన అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారి ఆలయ కార్య నిర్వహణ అధికారిగా ఎస్ చంద్రశేఖర్ నియమితులయ్యారు. శనివారం ప్రస్తుత కార్యనిర్వహణ అధికారి బుద్ధ లక్ష్మి నగేష్ నుండి బాధ్యతలు స్వీకరించారు. ఇంత "వరకు అనకాపల్లి జిల్లా ఎండోమెంట్ కార్యాలయంలో చంద్రశేఖర్ ఆఫీసర్గా పనిచేసినట్టు తెలిపారు

# ఉత్తమ వ్యవసాయ పద్ధతుల పై శిక్షణ



విజయనగరం: ఉత్తమ వ్యవసాయ పద్ధతుల పై జిల్లా స్థాయి డాక్టర్ వై.ఎస్.ఆర్ పొలంబడి గాప్ సర్టిఫికేషన్ శిక్షణా కార్యక్రమం, జిల్లా వ్యవసాయ సంచాలకుల అధ్యక్షతన వ్యవసాయ సహాయ సంచాలకులకు, మండల వ్యవసాయాధికారులకు, మండల ఉద్యాన అధికారులకు, యూత్ హాస్టల్, కె. ఎల్. పురం నందు మంగళవారం నిర్వహించారు. ఇందులో ఏ.ఆర్.ఎస విజయనగరం, గాజులరేగా నుండి సైంటిస్ట్ శ్రీనివాస్, జిల్లా ఉద్యాన సంచాలకులు జమదగ్ని జిల్లా మాస్టర్ ట్రైనీ లు అయిన మండల వ్యవసాయాధికారి బొబ్బిలి , మండల వ్యవసాయాధికారి భోగాపురం వారు పాల్గొని శిక్షణా ఇవ్వడం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ సీడ్ సర్టిఫికేషన్ అథారిటీ గుంటూరు నుండి క్వాలిటీ మనేజర్ యుగంధర్ వర్చువల్ గా పవర్ పాయింట్ ప్రెసెంటషన్ ద్వారా శిక్షణా ఇవ్వడం జరిగింది.

ఈ శిక్షణ లో వై.ఎస్.ఆర్ పొలంబడి మంచి వ్యవసాయ పద్ధతులు సర్టిఫికేషన్ అనగా ఆర్థిక, సామాజిక మరియు పర్యావరణ సుస్థిరతను పరిగణనలోకి తీసుకుంటూనే, వ్యవసాయంలో ఉత్పత్తి మరియు పోస్ట్-ప్రొడక్షన్ ప్రక్రియల కోసం దరఖాస్తు చేయడానికి సూత్రాల సేకరణ, ఫలితంగా సురక్షితమైన , ఆరోగ్యకరమైన ఆహారం మరియు ఆహారేతర వ్యవసాయ ఉత్పత్తులు అందించుట గుర్చి చెప్పడం జరిగింది.

ఉత్తమ వ్యవసాయ పద్ధతుల వలన నాలుగు రకాల లాభం జరుగుతుందని, సురక్షితమైన మరియు నాణ్యమైన ఆహారం, సామాజిక ఆమోదయోగ్యత, పర్యావరణ స్థిరత్వం మరియు ఆర్థిక సాధ్యత చేకూరుతుందని వివరించారు. ఉత్తమ వ్యవసాయ పద్ధతుల నుండి రైతులు, వారి కుటుంబాల వారి పోషకాహారం, పోషణకు భరోసా ఇవ్వడానికి ఆరోగ్యకరమైన మంచి నాణ్యమైన ఆహారాన్ని పొందుతారని తెలిపారు. మార్కెట్లను మెరుగైన మార్గంలో యాక్సెస్ చేయడానికి వారి ఉత్పత్తులలో అదనపు విలువను ఉత్పత్తి చేస్తుందని వివరించారు.వినియోగదారులు స్థిరమైన ఉత్పత్తితో మెరుగైన మరియు సురక్షితమైన నాణ్యమైన ఆహారాన్ని ఆనందిస్తారని పేర్కొన్నారు.

# అత్యవసరంగా పర్యటించి ఏనుగుల సంచారంపై సమీక్షించి స్థానికంగా పరిస్థితులు చక్కదిద్దేందుకు చర్యలు



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): మిర్తివలస గ్రామం శివారులో గత రాత్రి ఏనుగు దాడి వలన మృతిచెందిన 2 గోవులను స్వయానా పరిశీలించి ప్రభుత్వ పరంగా సహాయక చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఏనుగులు సంచరించే ప్రాంతం వైపు జన సంచారం లేకుండా చర్యలు తీసుకోవాలని, వాటిని చూసేందుకు ఎవరినీ అనుమతించకుండా చూసి పరిస్థితులు చేయి దాటకుండా జాగ్రత్త పడాలి అని అధికారులకు ఆదేశించిన ఎమ్మెల్యే జోగారావు బలిజిపేట రూరల్: మండల కేంద్రానికి అతి సమీపంలో గల వెంగాపురం గ్రామం రెవిన్యూ పరిధిలో ఇటీవల సంచరించిన ఏనుగుల గుంపు నిన్న రాత్రి మిర్తివలస గ్రామం శివారులో గల గోశాలలో గల ఆవులపై ఏనుగుల గుంపులో గల హరి అనే ఒక ఏనుగు దాడి చేసిన ఘటనలో 2 గోవులు అక్కడికి అక్కడే మృతి చెందగా పలు గోవులు గాయపడిన విశయం తెలుసుకున్న ఎమ్మెల్యే గారు నిన్న రాత్రినే సభందిత రెవిన్యూ అధికారులు, పోలిష్, అటవీశాఖ అధికారులతో మాటలాడి పరిస్థితిపై పూర్తి స్థాయిలో నిఘా పెట్టీ ఏనుగుల కదలికలపై ఎప్పటికప్పుడు సమాచారం అందించాలి అని అలానే స్థానికంగా గల ప్రజలను అప్రమత్తం చేయాలని పోలిష్లకు ఆదేశించడమే కాకుండమంగళవారం ఉదయాన్నే ఎమ్మెల్యే సంఘటనా స్తాలనికి చేరుకుని దాడికి గురియై విగతజీవులుగా పడిన గోవులను ఎమ్మెల్యే అలజంగి జోగారావు స్థానిక ప్రజా ప్రతినిధులు, అటవీశాఖ అధికారులతో కలిసి పరిసీలించి జరిగిన ప్రమాదం గూర్చి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయా శాఖల ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి సమావేశమై భవిష్యత్లో ఏటువంటి ప్రమాదకర పరిస్థితులు జరగకుండా ఏనుగుల కదలికలపై పూర్తి స్థాయిలో నిఘా పెట్టీ చుట్టూ ప్రక్కల గల గ్రామాల ప్రజలు అటువైపుగా వెళ్లకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అందుకు అటువైపు వెళ్ళే రొడ్డులను మూసి వేసి జన ఆచారం లేకుండా చూడాలి అని ఎమ్మెల్యే ఆదేశించడమే కాకుండా తానే స్వయానా ఏనుగులు ఉన్న ప్రాంతం వైపు వెళ్ళే రహదారులలో పర్యటించి వాటిని మూయించి వేయడం జరిగినది.

ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ సభ్యులు అలజంగి రవికుమార్, ఎంపీపీ, వైస్ ఎంపీపీ వెలిది సాయిరాం, ఎంపిడిఓ, అటవీశాఖ అధికారులు, ఎస్ ఐ, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సచివాలయం ఉద్యోగులు, గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మెరుగైన బోధనావకాశాలపై ఎండీఓ సమీక్ష



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): మండల అభివృద్ధి శాఖాధికారి వారి కార్యాలయం లో" ఉపాధ్యాయులకు మెరుగైన పద్ధతి ద్వారా బోధన" శిక్షణా కార్యక్రమం ను మంగళవారం %ఙ% మండల విద్యాశాధికారిణి కే.ఏ. బాలామణి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బోధించాలని ఉపాధ్యాయులకు తెలియజేశారు. రిసోర్స్ పర్సన్ సర్వాజోస్యుల గౌరీ శంకర శాస్త్రి మాట్లాడుతూ విధ్యార్థులకు పద్యాలు ఎలా చెప్పాలి, రాగ యుక్తంగా ఎలా పాడాలో వివరించారు. చదవడం , రాయడం పై మెలకువలు తెలియజేశారు. మరో రిసోర్స్ పర్సన్ వంకల సత్యం ఉపాధ్యాయులకు విద్యార్థులను గ్రూపులుగా తయారుచేసి ఎలా బోధించాలి,గ్రేడింగ్ ఎలా తయారు చెయ్యాలి ,తరగతి గది లో బోధనా సామాగ్రిని ఎలా అలంకరిచుకోవాలి.తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. మరో రిసోర్స్ పర్సన్ గరికిన పరదేశి ఉపాధ్యాయులకు మైండ్ మ్యాపింగ్ ,రక రకాల కృత్యాల పై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమం లో మండల పరిషత్, మున్సిపల్ పాఠశాల ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పార్వతీపురంలో పిడుగు పాటు బాధితుల నిరసన

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లా సీపీఎం పార్టీ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యాన కొమరాడ మండల కేంద్రంలో గల విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద మంగళవారం ఉదయం నిరసన కార్యక్రమం చేపట్టారు. నిరసన కార్యక్రమం అనంతరం విద్యుత్ సబ్టేషన్ల వద్ద యున్న కొమరాడ మండలం ఎలక్ట్రికల్ ఏఈ జీ వెంకటరమణకి వినతిపత్రంఅందజేశారు. అనంతరం నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీయం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొల్లి సాంబమూర్తి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మరడాన కృష్ణమూర్తి నాయుడు బాధ్యతులు బి మన్మథ రావుచిన్నయ్య రామారావు మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం దుగ్గి గ్రామంలో అక్టోబర్ ఇరవై రెండు వ తేదీ శనివారం రాత్రి పన్నెండున్నర గంటల ప్రాంతంలో పెద్ద గాలి వాన పిడుగు పడటంతో గ్రామంలో గల యాభై కుటుంబాల వరకు ఎలక్ట్రికల్ పరికరాల అయినా విద్యుత్ మీటర్లు .. టీవీలు బల్బులు ఫ్యాను లు ఇన్ వర్ట్ లు బాగా కాలిపోవడం జరిగిందని దీనివల్ల గడిచిన రెండు రోజులుగా చీకట్లో గ్రామ ప్రజలు గడిపే పరిస్థితి ఉందని కావున వెంటనే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ఏదైతే ప్రకృతి వైపరీత్య వేల విద్యుత్ మీటర్లు ఖాళీ పాయిన ఆ విద్యుత్ మీటర్లను ఉచితంగా ఆ గ్రామస్తులకు కరెంట్ ఇచ్చే అన్నివిధాలుగా ఆదుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు కోరుతున్నాముఎందుకంటే దుగ్గి గ్రామస్థులందరూ కూడా రోజువారీ కూలీ చేసుకున్న పేద దళిత కుటుంబాలు కావున వెంటనే అధికారులు స్పందించి ఆ గ్రామస్తులకు తక్షణమే విద్యుత్ మీటర్లు ఉచితంగా ఇచ్చి అన్నివిధాలుగా కరెంట్ ఇచ్చి ఆదుకోవాలని లేని యెడల ఈ విషయంపైనా భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో రామారావు భారతమ్మ సింహాచలం దుర్గమ్మ మిగతా వాళ్ళ పాల్గొన్నారు.

# ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలి



పరవాడ, (విశాఖ సమాచారమ్): పరవాడ మండలం రావాడ పంచాయతీ ధర్మారాయుడు పేటలో సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజిషియన్ విధానం ట్రైల్ రన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ప్రవేశపెట్టిన కుటుంబ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు, వైద్యాధికారి క్రాంతి కుమార్, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుకు రెడ్క్రాస్ అవార్డు



విజయనగరం,: జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ మజ్జి శ్రీనివాసరావుకు అరుదైన గౌరవం దక్కింది. ఆయన ప్రతిష్టాత్మక ఇండియన్ రెడ్ క్రాస్ అవార్డుకు ఎంపికయ్యారు. చీపురుపల్లిలో సుమారు రూ.80లక్షలతో నిర్మితమవుతున్న బ్లడ్బ్యాంకు ఏర్పాటుకు జెడ్పి ఛైర్మన్ ఎంతగానో కృషి చేశారు. ఈ బ్లడ్బ్యాంకు ఏర్పాటుకు పెద్దమొత్తంలో విరాళాలను సమకూర్చడానికి కృషి చేయడమే కాకుండా, రక్తదానాన్ని ప్రోత్సహించినందుకు, లైఫ్ మెంబర్లను పెద్ద సంఖ్యలో చేర్పించినందుకు, 2020-21 సంవత్సరానికి గానూ ఆయన ఈ గౌరవాన్ని పొందారు. ఈ నెల 28న ఉదయం 11.30 గంటలకు, విజయవాడలోని లబ్బిపేట, ఎస్.కన్వన్షన్ హాలులో జరిగే కార్యక్రమంలో, రాష్ట్ర గవర్నర్ శ్రీ బిశ్వభూషణ్ హరిచందన్ చేతులమీదుగా, అవార్డును అందుకోనున్నారు. ఈ అరుదైన పురస్కారాన్ని పొందిన మజ్జి శ్రీనివాసరావును ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు అభినందించారు.

# పదేళ్ళు పూర్తైన ఆధార్ కార్డులు అప్డేట్ చేయించుకోండి



పాడేరు, (విశాఖ సమాచారమ్): జిల్లాలో ఆధార్ కార్డు తీసుకొని పది సంవత్సరాలు పూర్తి ఐనప్పటికీ ఇంతవరకూ ఒక సారి కూడా అప్డేట్ చేయించుకొని వారందరూ తప్పనిసరిగా ఆధార్ నమోదు కేంద్రాలకు వెళ్లి ఆదార్ అప్డేట్ చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో గల 22 మండలాల పరిధిలో 44 సచివాలయాలలో అదార్ అప్డేట్ జరుగుతోందని, ఆదార్ అప్డేట్ చేయించుకోదలచినవారు వారికి దగ్గరలో ఉన్న ఆదార్ కేంద్రానికి వెళ్లి అప్డేట్ చేయించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ నెల 25వ తేదీ నుండి 31 వరకు ఈ ప్రత్యేక అప్డేషన్ జరుగుతుందని, తిరిగి నవంబర్ రెండో వారంలో నిర్వహిస్తామని తెలిపారు. అదేవిధంగా మొబైల్ ఆదార్ అప్డేట్ క్యాంపుల నిర్వహణకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో అనేక మందికి సంబంధించిన పాత డాటాయే ఆన్ లైన్ లో ఉన్నందున, బ్యాంకులు, ఇతర ఆర్థిక లావాదేవీలు, ఇతర ప్రభుత్వ పథకాల విషయంలో తలెత్తే సమస్యలను అధిగమించటానికి అప్డేట్ చేయి%శి%చుకోవలన్నారు. రాష్ట్రంలో వీలైనంత ఎక్కువ మంది ఆదార్ వివరాలను అప్డేట్ చేయాలన్న ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా జిల్లాలోని ప్రజలు కుడా వారి ఆదార్ వివరాలను అప్డేట్ చేయించుకొని సహకరించాలని తద్వారా ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేసారు.

# షాపులో పూజాసామగ్రి,కూలర్,సౌండ్ బాక్స్ చోరీ

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): తగరపువలస సంత దగ్గర పూజ సామగ్రి చోరీకి గురయినట్లు ఫిర్యాదు అందినట్లు భీమిలి పోలీసులు తెలిపారు. పోలీసులు ఇచ్చిన వివరాలు ప్రకారం భీమిలి బ్యాంకు కాలనీ,మహాలక్ష్మీ పురంకు చెందిన కంచెర్ల శ్రీరామ చంద్రమూర్తి తగరపువలస,మార్కెట్ వద్ద పూజాసామగ్రి తదితర వస్తువులు షాపు ఉంది. అయితే ఈనెల ఆదివారం రాత్రి 9 గంటలకు షాపు మూసివేసి సోమవారం ఉదయం తిరిగి తలుపు తీసి చూడగా లోపల ఉన్న సామానులు చిందరవందరగా ఉండడంత సి.సి కెమెరాలు 2 చూడగా అవి లాగి పడిపోయినట్టు ఉన్నాయనీ తెలిపారు. అయితే షాపులో కూలర్,సౌండ్ బాక్స్, పూజా సామగ్రి, 300రూపాయలు చోరీకి గురయ్యాయనీ గుర్తించి గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు సోమవారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇచ్చారు.ఆయన ఫిర్యాదు మేరకు భీమిలి క్రైం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఇరిగేషన్ ఇంజనీర్లకు న్యాయం చేస్తాం



**విజయనగరం:** ప్రమోషన్ల విషయంలో ఇరిగేషన్ ఇంజనీర్లకు న్యాయం జరిగేలా చుస్తామని రాష్ట్ర విద్యా శాఖామంత్రి బొత్స సత్యనారాయణ హామీ ఇచ్చారు. ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, మూడు ఉమ్మడి జిల్లాల ఇరిగేషన్ ఇంజనీర్లు, మంత్రి బొత్సను మంగళవారం కలిసి, ప్రమోషన్ల విషయంలో తమకు తీరని అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అడ్డుగోలుగా ప్రమోషన్లు ఇవ్వడం వల్ల, జోన్ 1 కు చెందిన 53 మంది రివర్షన్ కు గురి అయ్యారని తెలిపారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా, ఆర్టికల్ 371(డి) కి వ్యతిరేకంగా వ్యవహరించారని పేర్కొన్నారు. దీనిపై తామంతా హైకోర్టు డివిజన్ బెంచ్ కు, సుప్రీం కోర్టుకు వెళ్లి తమకు అనుకూలంగా ఆదేశాలు తెచ్చుకున్నామని చెప్పారు. కోర్టు ఆదేశాలను అమలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

దీనిపై మంత్రి బొత్స సత్యారాయణ సానుకూలంగా స్పందించి, వెంటనే సంభందిత మంత్రులు, ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఈ సమస్యపై ఈనెల 27 న విజయవాడలో మంత్రులు, ఉన్నతాధికారులతో సమావేశమై, తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంత్రితో బాటు జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఉన్నారు. మంత్రిని కలిసిన వారిలో, ఇరిగేషన్ ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డోల తిరుమలరావు, ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బొత్స శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి జె. స్వామినాయుడు, గౌరవాధ్యక్షులు, చీఫ్ ఇంజనీర్ ఎస్. సుగుణాకరరావు, ఎస్.ఈ లు ఎన్.రాములు, సూర్య కుమార్, డోల తిరుమల రావు, తదితరులు ఉన్నారు. వీరికి ఏపి ఎన్జీవోస్ అసోసియేషన్, పెన్షనర్స్ అసోసియేషన్ తదితర సంఘాలు సంఘీభావం ప్రకటించాయి.

# వ్యక్తిత్వ, అభివ్యక్తి నైపుణ్యాలను పెంపొందించే అవధాన విద్య



ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు విభాగం ఆధ్వర్యంలో "తెలుగు సాహిత్యం అవధాన విద్య " అనే అంశంపై అతిధేయ ఉపన్యాసం నిర్వహించబడింది. తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు జరిగిన ఈ సమావేశంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల,శ్రీకాకుళం తెలుగు ఆచార్యులు అష్టావధాని శ్రీ మారడానికి శ్రీనివాసరావు పాల్గొన్నారు. వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారత దేశంలోనే కాక యావత్ ప్రపంచంలో ఏ సాహిత్యంలో కూడా అవధాన ప్రక్రియ లేదని తెలుగు సాహిత్యం లోనే ఈ ప్రక్రియ ఉందని,అవధాన ప్రక్రియ ఒక కళాత్మకమైన సృజన శీలమైన నిర్మాణాత్మకమైన సాహితీ ప్రక్రియ అని కొనియాడారు. ప్రాచీన కాలం నుంచి ఎంతోమంది కవులు తమ మేధాసంపత్తిని భావి తరాలకు అందించాలనే లక్ష్యం కోసమే ఈ అవధాన ప్రక్రియను ఆలంబనగా చేసుకొని ఆశు వుగా కవితలల్లారన్నారు.అవధానం వలన ధారణ శక్తి ,భాషపై పట్టు సాధించవచ్చని ఇది ఒక వయసుతో సంబంధం లేకుండా ఎవ్వరికైనా అలవడే విన్యాస కళ అన్నారు. మనసుకి ఆహ్లాదంతో పాట విజ్ఞానాన్ని ఇచ్చేటటువంటి అద్భుతమైనటువంటి మానసిక క్రీడ వంటిదని పేర్కొన్నారు. మానవుడు ఒత్తిడిని జయించడానికి, వ్యక్తిత్వ నైపుణ్యాలను అలవర్చు కోవటానికి, అభివ్యక్తి నైపుణ్యాలను అభివృద్ధి పర్చుకోవటానికి , అనుకూలమైన సాధన సాహితీ ప్రక్రియ అవధాన విద్య అన్నారు.హాస్య రస పోషణతో మానసిక రుగ్మతలను సైతం నయంచేయగల సత్తా ఉన్న ఏకైక సాహితీ ప్రక్రియగా అవధానాన్ని అభివర్ణించారు.అంతరించే భాషల్లో మన మాతృభాష ఉన్నట్లే అవధాన ప్రక్రియ కూడా అంతరించటానికి సిద్ధంగా ఉందని దీనిని పరిరక్షించుకోవాలంటే నేటి విద్యార్థులు నిఘంటువులను,ప్రాచీనసాహిత్యాన్ని,సంస్కృతి సంప్రదాయాలను వెల్లడించే అనేక గ్రంధాలను చదవవలసిన అవసరం ఉందన్నారు.

ముఖ్యముగా ప్రాచీన సాహిత్య సంపద ద్వారా మానవ నడవడిని తీర్చిదిద్దుకునే అద్భుత అవకాశం ఉందన్నారు.నేడు చలన చిత్రాలలో కూడా మన భారతీయ ఔన్యత్యాన్ని అద్భుతంగా చిత్రిస్తున్న అంశాలు ప్రాచీన సాహిత్యం లో ఉన్న మేలిమి బంగారం వంటి విషయాలేనన్నారు.అనంతరం తెలుగు ఆచార్యులు స్నాతకోత్తర విద్యార్థులు అవధాని శ్రీ మరడాని శ్రీనివాసరావు ని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో తెలుగు ఆచార్యులు డా అయ్యగారి సీతారత్నం ,డా బూసి వెంకటస్వామి ,డా కట్టెపోగు రత్నశేఖర్ ,డా పెండ్యాల లావణ్య ,శ్రీ ఆతుకూరి వెంకటేశ్వర్లు (యోగి) స్నాతకోత్తర విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులపై దాడికి పాల్పడిని వ్యక్తిపై కఠినంగా చర్యలు తీసుకోవాలి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు : ఈ నెల 23 వ తారీఖున బీజేపీ అరకు పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షులు సరభ వేమన బాబు పై దాడి చేసిన వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా ఎస్. పి గారికి పిర్యాదు చేశారు ,ఈ సందర్భంగా గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు కురుస ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు శరభ వేమన బాబు పై దాడిని తాము ఖండిస్తున్నామన్నారు, వివాదంలో మధ్యవర్తిగా వెళ్లిన వ్యక్తిపై ఈ విధంగా దాడులు చెయ్యటం హేయమైన చర్య అన్నారు,దాడి చేసిన వ్యక్తి నీ అరెస్ట్ చెయ్యకుండా పోలీస్ సిబ్బంది వ్యావహరించటం విడ్డురం గా ఉందన్నారు, ప్రాణాలు పోయేలా ఆ వ్యక్తి దాడి చేస్తే, దాన్ని సాధారణ కొట్లాట కేసుగా %అజూ౩% 323,324 సెక్షన్ లకిందా కేసు నమోదు చెయ్యటం హాస్యాస్పదం గా ఉందన్నారు, అన్యాయం గా బీజేపీ నేతపై దాడిచేసిన వ్యక్తి బహిరంగంగా తిరుగుతున్నారని, దీంతో బాధిత కుటుంబ సభ్యులు ఆ నిందితుడి నుంచి తమకు హాని కలుగుతుందని తమ వద్ద ఆవేదన వ్యక్తం చేసారని పేర్కొన్నారు, కావున దాడి చేసిన వ్యక్తని కఠినంగా శిక్షించి, బాధితులకు న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు,ఈ సమస్య పై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని ఎస్. పి గారు సానుకూలంగా స్పందించారు అని తెలిపారు, ఈ కార్యక్రమం లో గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడ కృష్ణ రావు, సెంట్రల్ సెన్సార్ బోర్డు సభ్యులు సల్ల రామకృష్ణ,గిరిజన మోర్చా ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జి కురుస రాజారావు,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు తాంగుల సత్యవతి,యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మినుముల గోపాల పాత్రుడు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు లకే భాస్కర్ రావు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి మత్స్య కొండ బాబు, హుకుంపేట బీజేపీ మండల అధ్యక్షులు వంతల గాసన్న, బీజేపీ నేతలు కొర్ర ఆనంద్, రమన, రామలింగం, తదితరులు పాల్గొన్నారు

# చోరీ అయిన లారీ దొరికింది : అప్పగించడంలోనే జాప్యం



**పాడేరు/నల్లజర్ల, (విశాఖ సమాచారమ్):** తాను10 ఏళ్ళు కష్టపడి డ్రైవింగ్ ద్వారా సంపాదించిన పది చక్రాల లారీ దొంగిలించిన వారిపై చర్యలు తీసుకోవాలని లారీ యజమాని కండెల్లి రాము ఆవేదన వ్యక్తం చేశారు ఆయన మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం పోలీసు స్టేషన్ పరిధిలో కవులూరు గ్రామానికి చెందిన ఖండేల్లి రాము లారీ డ్రైవర్ మరియు యజమాని కి చెందిన (ఏపీ 24 డబ్ల్యూ 2106) గల నంబరు గల 10 టైర్ లారీ కవులూరు అంజనేయ స్వామి ఆలయం పోతునీడుపాలెం వద్ద 08/06/2022 బుధవారం రాత్రి చోరీకి గురిఅయ్యింది, గురువారం 9 తేదీ లారీ యజమాని ఖండేల్లి రాము రారీ కోసం గుడివద్ద కు రాగ లారీ లేకపోవడంతో లారీ కోసం అరా తీయ్యగా చుట్టుపక్కల వారు కొందరు 8 తేదీ రాత్రి పోతినీడు పాలెం రోడ్డు లో వెళ్లినట్టు తెలిపారు ,సదరు లారీ యజమాని లారీ వేతగగా 8రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నల్లజర్ల నూతి రాళ్ళ సమీపంలో ఉంచి 10 తేదీ న లారీ ఏలూరు వెళ్లినట్టు పొట్టిపాడు టోల్ ప్లాజా 11 తేదీ తెల్లవారు జామున 3,37 నిముషాలు కు టోల్ ప్లాజా సీసీ ఫుటేజ్ ఫస్టాగ్ ద్వారా దాటినట్టు తెలిపారు టోల్ ప్లాజా సిబ్బంది సదరు పై విషయం పై నల్లజర్ల పోలీసు స్టేషన్ ఆఫీసర్ అయ్యప్ప కి లారీ యజమాని లిఖితపూర్వకంగా పిర్యాదు చేసారు ,ఆయన విచారణ చేపట్టగా గుంటూరు ఫిరోజ్ స్క్రాప్ గోదాము యజమానికి నల్లజర్ల చెందిన గుదే హేమంత్ తోపాటు ఆయన అనుచరులు5 గురు %ఖజా 24 ూ% 2106 గల కండెల్లి రాము రారీ గుంటూరుకు లారీ తీసుకుని వచ్చి తమకు అమ్మినట్టు ఫిరోజ్ తెలిపారు మరిన్ని లారీలు అమ్మకానికి ఇస్తామని స్క్రాప్ షాప్ యజమాని ఫిరోజ్ తెలిపారు మరియు ఫిరోజ్ వద్ద వద్ద అడ్వాన్స్ గా లక్ష రూపాయల ఇవ్వడంతో ఆరోజు నుండి నుండి పరారయ్యారు ,ఈ విషయం పోలీసులు విచారణ లో తేటతెల్లమైంది సదరు గుంటూరు స్క్రాప్ యజమాని ఫిరోజ్ ఫోన్ సంభాషణలు రికార్డు కావడంతో అసలు విషయం బయటకు వచ్చింది 4 నెలలు దాటినా ఇప్పటి వరకు బాధిత కుటుంబానికి న్యాయం చేయలేదని బాధితుడు ఖండేల్లి రాము ఆవేదన వ్యక్తంచేశారు తమకు ఉపాధి పోయింది అని నా డ్రైవింగ్ ద్వారా వచ్చే ఆదాయం తో ఫైనాన్స్ కట్టుకుని బాకీ 4 గేళు ళ కి తీరింది అని పూర్తి హక్కులు కలిగివున్న నా లారీ చోరీ చేసిన వారిని విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని రముకోరుతున్నారు,సదరు చోరీ చేసిన వ్యక్తులు ను గుర్తించినా అరెస్టు లు చూపలేదని దీనిపై పై జిల్లా పోలీసు ఉన్నతాధికారులు కు పిర్యాదు చేస్తానన్నారు,ఈ మేరకు నల్లజర్ల సబ్ ఇన్స్పెక్టర్ అయ్యప్ప ని వివరణ అడగగా గుంటూరులో ఫిరోజ్ స్క్రాప్ లో లారీ నల్లజర్ల కు చెందిన వ్యక్తులు రారీ అమ్మినట్టు తమ విచారణ లో తెలిసింది అని సదరు ఫిరోజ్ ను విచారణ చేస్తున్నామని కండెల్లి రాము కి చెందిన లారీ మాకు అమ్మినట్టు ఫిరోజ్ ద్వారా తెలుసుకుని రారీ కేబిన్ టైరు డిస్కులు వగైరా తొ పాటు కొంత నగదు రికవరీ చేసుకున్నామని త్వరలో కోర్టులో సీడీ ఫైల్ ప్రవేశ పెడతామని నల్లజర్ల సబ్ ఇన్స్పెక్టర్ అయ్యప్ప తెలిపారు ,సదరు సత్వర న్యాయం కోసం జిల్లా ఎస్పీ కి పిర్యాదు చేస్తానని లారీ యజమాని ఖండేల్లి రాము తెలిపారు.

# గిరిజన ప్రాంత వైద్య సిబ్బందిని పక్క జిల్లా కు పంపొద్దు

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం ఐటీడీఏ ఉప ప్రణాళిక మండలాల్లో పనిచేసే పురుష హెల్త్ అసిస్టెంట్(యం పి హెచ్ ఎ )(మేల్ )లను పక్క జిల్లా(విజయనగరం)కు సర్దుబాటు పేరుతో పంపడం సరైంది కాదని తక్షణమే ఈ నిర్ణయం వెనక్కి తీసుకోవాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ కోరారు. ఈమేరకు మన్యం జిల్లా జాయింట్ కలెక్టర్, ఇన్చార్జ్ కలెక్టర్ ఓ.ఆనంద్ కు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో వ్యాధులు ప్రబలే సమయంలో గిరిజనులకు మెరుగైన,విస్తృతమైన వైద్య సేవలు అందించేందుకు 2015 జులై లో జీవో నెంబర్ 388 ద్వారా పార్వతీపురం ఐటీడీఏ పరిధిలో 57 మందిని నియమించారు. వారు ఈరోజు వరకు గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలు చేస్తున్నారు. అయితే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం"ఫ్యామిలీ ఫిజీషియన్" పేరుతో గిరిజన ప్రాంతాల్లో పనిచేసే పురుష హెల్త్ అసిస్టెంట్లు లను(21మందిని) పక్కా జిల్లా ఆసుపత్రులకు సర్దుబాటు పేరుతో పంపేందుకు ఉత్తర్వులు కూడా ఇచ్చారు. దీని వల్ల గిరిజన ప్రాంతాల్లో అంతంతమాత్రంగానే ఉన్న వైద్య సేవలు మరింత తగ్గే అవకాశాలు వస్తాయని రంజిత్ కుమార్ ఆవేదన వ్యక్తంచేశారు. గిరిజన ప్రాంతాల్లో నియమితులైన వీరందరినీ పార్వతీపురం ఐటీడీఏ ఉప ప్రణాళిక మండాలాల్లోనే సర్దుబాటు చేసి "ఫ్యామిలీ ఫిజీషియన్"అమలు చేయాలని గిరిజన సంక్షేమ సంఘం తరుపున రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా అదికార యంత్రాంగానికి విజ్ఞప్తి చేశారు.రంజిత్ కుమార్ వెంట గిరిజన అభ్యుదయ సంఘం అధ్యక్షుడు అరిక చంద్ర శేఖర్ ఉన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ త్రిఫ్ట్ సొసైటీని మెరుగుపరిచేందుకు సహకరించాలి



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** విశాఖ స్టీల్ప్లాంట్ త్రిఫ్ట్ సొసైటిని మరింత ప్రగతి పథంలోకి తీసుకెళ్తామని ఇం టక్ జాతీయ కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ లో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటక్ నుంచి విద్యావంతులను చివరిగా నామినేషన్ వేశారని, వీరి విజయంతో త్రిఫ్ట్ సొసైటిలో వినూత్న ఆవిష్కరణ లతో ఉద్యోగులకు మెరుగైన సేవలందిస్తామన్నారు. కోట్లాది రూపాయల టర్నోవర్ కలిగిన సొసైటీ ద్వారా ఉద్యోగులకు పలు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ప్యానెల్ సభ్యులు కొరిబిల్లి అప్పారావు, బి, అరవింద్కుమార్, వంగల పూడి ఈశ్వరరావు, ఉరిటి యల్లారావు, కోరాడ వెంకటరావు, నాయకులు నీరుకొండ రామచంద్రరావు, కారు రమణ, కొవిరి అవతారం, ఎస్ఏ. నాయుడు, గొందేశి ప్రభాక రెడ్డి, కొమ్ము ప్రసాద్, డి.మోహన్, బీఎస్.రాజు, ఎల్వీ.రమణయ్య, మంత్రి గోపినా రాయణ, గంగవరం గోపి తదితరులు పాల్గొన్నారు.

# సాహితికి నృత్యంలో ప్రథమ బహుమతి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** చిన్నతనం నుంచే పిల్లల్లో సృజనాత్మకత పెంపొందేందుకు తల్లి తండ్రులు కృషిచేయాలని ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి అన్నారు.క్వీన్ ఈవెంట్స్ ఆర్గనైజర్ ఉషారాణి ఆధ్వర్యంలో శనివారం విశాఖలో నిర్వహించిన జూనియర్ మోడల్స్ సెషన్స్-2, ఆటపాటలు,వృక్తత్వం తదితర అంశాల పై నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరై ప్రతిభ చూపిన చిన్నారులను అభినందించారు.ఈ సందర్భంగా కళ్యాణి మాట్లాడుతూ పిల్లలను కేవలం చదువుకే పరిమితం చేయకుండా క్రీడలు,నృత్యం తదితర అంశాల్లో కూడా రాణించేలా ప్రోత్స హించాలని కోరారు. వైఎస్సార్సిపి నాయకురాలు పేడాడ రమణికుమారి మాట్లాడుతూ పిల్లల్లో దాగున్న ప్రతిభాపాటవాలు గుర్తించేందుకు ఇటువంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. సెయింట్ జోసెఫ్ మహిళా హై స్కూల్ ఎనిమిదోతరగతి విద్యార్థిని మళ్ళా సాహితి పద్నాలుగేళ్ల బాలికల విభాగంలో మొదటి బహుమతి గెలుచుకుని ప్రతిభ చాటుకుంది.కార్యక్రమానికి హాజరైన జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ తదితర ప్రముఖులు సాహితిని అభినందించి భవిష్యత్తులో మరింతగా రాణించి విశాఖ ఖ్యాతి చాటిచెప్పాలని చిన్నారిని ఆశీర్వదించారు.ప్రముఖ మిసెస్ ఇండియా ఆంధ్రప్రదేశ్ పైడి రజని,మిసెస్ వైజాగ్ డాక్టర్ సంగీత గురువిల్లి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన ఈ కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది.







VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.